

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 465 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 15 ఆగస్టు 2025 | వెల : 4/-

- భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు
- తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు
- ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్
- తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు
- ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు



# దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

హైదరాబాద్

తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది.. అఉఈ, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వ రస్వామి ఆలయం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మివెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఆలంపూర్లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం,కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం. ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు - మిగతా3లో



## భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల
- సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలి
- వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు
- వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. - మిగతా3లో

# భారీ వర్షాలు..

## వణుకుతున్న భాగ్యనగరం.. తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వానలు..

- తెలంగాణలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్..
- మిర్యాలగూడ-సూర్యాపేట మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- వేములపల్లి మం. లక్ష్మీదేవిగూడెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇరువైపుల కూలిన సైడ్ వాల్
- అడ్డాకుల మండలంలో తిమ్మక్కవాగు ఉధృతికి నిలిచిన రాకపోకలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్ లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో - మిగతా3లో



## పాక్ నేతలు, అధికారుల ప్రేలాపనలు!

- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!
- ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయి
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటే
- పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదు



## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి

- ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి
- ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలి

## మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా? వాహనాలకు ఆ రంగులేంటి?



- హైడ్రా తీరుపై మరోసారి హైకోర్టు ఆగ్రహం
- తీరు మార్చుకోకుంటే కఠిన నిర్ణయాలు
- చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో ప్రజలను అవస్థలకు గురిచేయడం, హడావుడి చేయడం ఎందుకని
- తదుపరి ఆదేశాలిచ్చే వరకు స్టేటస్‌కో ఆదేశాలు పాటించాలని చెప్పినా వినకపోవడంపై ఆగ్రహం

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వే నంబర్ 37, 38/1లో 1.07 ఎకరాల భూమిపై ఎందుకంత దూకు డుగా వెళ్తున్నారని హైడ్రా (హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి సంరక్షణ విభాగం) కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను హైకోర్టు ప్రశ్నిం చింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు స్టేటస్‌కో ఆదేశాలు పాటించాలని చెప్పినా వినకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని, కొందరు దీన్ని వాడుకుని ప్రజాధనాన్ని వృథా - మిగతా3లో



## కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- 33 మంది మృతి.. 220మంది గల్లంతు
- కిష్త్వార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి
- రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి.

## రేవంత్ సర్కార్ విఫలం అయింది




- తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుంది
- ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతం
- డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోంది

# కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్..



జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో స్వల్ప వ్యవధిలో కిష్త్‌వార్, పహల్గాంలో రెండో చోట్ల జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆకస్మికంగా ముంచెత్తిన వరదల కారణంగా గురువారం సాయంత్రం (ఐదుగంటల) సమయానికి 33 మంది మరణించారు. 220మంది గల్లంతయ్యారు. ఓవైపు క్లౌడ్ బరస్ట్ మరోవైపు కుండపోత వర్షంతో భారీ ఎత్తున ఆస్తినష్టం,ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కిష్త్‌వార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి. కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్ అయిన కాసేపటికే పహల్గాంలో క్లౌడ్ బరస్ట్ జరిగింది. పహల్గాంకు సమీపంలో మెరుపు వరదలు ముంచెత్తాయి. జల ప్రవాహం ధాటికి రోడ్లు కొట్టుకుపోయాయి. కిష్త్‌వార్‌లో మెరుపు వరదలతో 220మంది గల్లంతయ్యారని అధికారులు చెబుతున్నారు. క్లౌడ్ బరస్ట్‌తో అప్రమత్తమైన రెస్క్యూబృందాలు వరదల్లో చిక్కుకున్న వందల మంది బాధితుల్ని రక్షించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడ్డ బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాయి. చషోటీ ప్రాంతంలో ప్రతీ ఏడాది జూలై 25 నుండి సెప్టెంబర్ 5 వరకు మచైల్ మాతా యాత్ర ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ ఏడాది చండీ మాత ఉత్సవాల్లో పాల్గొనేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. అయితే క్లౌడ్ బరస్ట్ కారణంగా మచైల్ మాతా ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు, స్థానికుల మరణాలు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరద సంభవించిన చషోటీ ప్రాంతం మచైల్ మాతా యాత్రకు ప్రారంభ ప్రాంతంతో పాటు కిష్త్‌వార్‌లోని హిమాలయ మాతా చండి మందిరానికి వెళ్లే మార్గంలో వాహన సదుపాయం ఉన్న చివరి గ్రామం కూడా. దీంతో క్లౌడ్ బరస్ట్ కారణంగా చషోటీ ప్రాంతంలో భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ప్రధాని మోదీ విచారం**

జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్‌వార్ క్లౌడ్ బరస్ట్‌పై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు.వరదల కారణంగా గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వారికి సాధ్యమైన ప్రతి సహాయం అందిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇప్పటికే ముంచెత్తిన వరద నుంచి గ్రామస్తులతో పాటు భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు కిష్త్‌వార్ జిల్లా డిప్యూటీ కమిషనర్ పంకజ్ శర్మ తెలిపారు. వరదలపై జమ్మూకశ్మీర్ ఉదంపూర్ ఎంపీ, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అప్రమత్తమయ్యారు. క్లౌడ్ బరస్ట్ జరిగిన ప్రాంతంలోని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. సహాయకచర్యల్ని వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# పాక్ నేతలు, అధికారుల ప్రేలాపనలు!



భారత్‌పై విషం కక్కుతూ అడ్డగోలుగా మాట్లాడుతున్న పాకిస్తాన్‌కు చెందిన నేతలు, అధికారులకు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయని విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటేనంటూ మంత్రిత్వశాఖ ఘాటుగా స్పందించింది. పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. వారి పద్ధతి ఇదేనని.. ఈ విధానంతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటారని విమర్శించారు. ఇటీవల జరిగినట్లుగా మళ్లీ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. సింధు నది జలాల అంశంపై ఇటీవల పాక్ నేతలతో పాటు సైన్యాధిపతి మునీర్ అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపై జైస్వాల్ మాట్లాడారు. భారతదేశం వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉందని అన్నారు. భారతదేశం కాల్పుల విరమణ, బందీలను బేషరతుగా విడుదల చేయాలని.. గాజాకు నిరంతరాయంగా మానవతా సహాయం సరఫరా కోసం మద్దతు తెలుపుతుందన్నారు. రెండుదేశాల ప్రజలు, శాంతి, భద్రతతో జీవించగలిగేలా భారత్ రెండుదేశాల మధ్య సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి హాజరవుతారా? లేదా? అన్నదానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జైస్వాల్ తెలిపారు. ఈ నెలలో రష్యాలోని మాస్కోలో జరగనున్న ఇండియా-రష్యా ఇంటర్-గవర్నమెంటల్ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొంటారని.. వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై చర్చిస్తారన్నారు. భారతదేశం-అమెరికా రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం గురించి జైస్వాల్ మాట్లాడుతూ భారతదేశం-అమెరికా రక్షణ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సంబంధానికి ఒక కీలమైన స్తంభమని.. అమెరికా రక్షణ విధాన బృందం ఆగస్టు మధ్యలో ఢిల్లీకి వస్తుందని తెలిపారు. ఈ నెలలో రెండు దేశాల మధ్య 'యుధ్ అభ్యాస్' అనే సైనిక వ్యాయామం జరుగుతుందని.. అలాగే, ఈ నెలాఖరులో 2 ం 2 ఇంటర్-సెషనల్ సమావేశం కూడా ప్రతిపాదించినట్లు చెప్పారు. రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. డాలర్‌పై మాట్లాడుతూ ఈ అంశంపై ఇప్పటికే తమ వైఖరిని స్పష్టం చేశామన్నారు. డాలర్-డిమోనిటైజేషన్ భారతదేశ ఆర్థిక ఎజెండాలో భాగం కాదన్నారు. భారతదేశం-చైనా సరిహద్దుచ వాణిజ్యంపై తన వైఖరిని స్పష్టం చేసింది. ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కి లా పాస్, సిక్కింలోని నాథూ లా పాస్ వంటి వాణిజ్య పాయింట్ల ద్వారా సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంలో సహాయం చేయడానికి చైనా వైపు నుంచి సంప్రదింపులు కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు.

# తెలివైన వైరస్ డెంగ్యూ



**న్యూఢిల్లీ :** ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు. డెంగ్యూ వైరస్‌ను శరీరం ఎలా గుర్తించి ఆపగలదు, ఈ వైరస్‌ను తొలగించగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది.ఇటీవల, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ శాస్త్రవేత్తలు డెంగ్యూ వైరస్ శరీరంలో ఉండే ప్రత్యేక ప్రోటీన్ అర్ఎంబిఎక్స్ ను ఎలా ఉపయోగిస్తుందో కనుగొన్నారు. ఈ ప్రోటీన్ డెంగ్యూ వైరస్ పెరగడానికి సహాయపడుతుంది. ఇక్కడ మన రక్షణ వ్యవస్థ పాత్ర పోషిస్తుంది. అంటే, బాహ్య వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించే అణువు. దీనికి ఎంఐఆర్-133జీ అని పేరు పెట్టారు. ఈ అణువు అర్ఎంబిఎక్స్, డెంగ్యూ వైరస్ శరీరం లోపల పెరగకుండా నిరోధిస్తుంది.ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ మెడికల్ వైరాలజీలో ప్రచురించడం జరిగింది. ఇది డెంగ్యూ వైరస్ తనను తాను ఎలా ప్రతిబింబిస్తుందో.. ఎంఐఆర్ 133జీ ను ఎలా బలహీనపరుస్తుందో వివరిస్తుంది. ఆ తరువాత అర్ఎంబిఎక్స్ వైరస్లు పెరుగుతాయి. ఇది శరీరంలో జరిగే ఒక రకమైన యుద్ధం, డెంగ్యూ వైరస్ శరీరంపై దాడి చేసిన మొదటి కొన్ని గంటల్లోనే ఇదంతా జరుగుతుంది.ఎయిమ్స్ వైద్యులు దీనిని ఒక పరిశోధన ద్వారా చికిత్స చేశారు. ఇందులో సోకిన కణాలలో ఎంఐఆర్-133జీ అణువుల సంఖ్యను కృత్రిమంగా పెంచారు. దీని కారణంగా డెంగ్యూ వైరస్ పెరగడంలో ఇబ్బంది పడింది. ఎంఐఆర్-133జీ సంఖ్య పెరిగినప్పుడు, వైరస్ తనను తాను సులభంగా ప్రతిరూపం చేసుకోలేకపోయిందని పరిశోధనలో వెల్లడైంది. ఎయిమ్స్ బయోటెక్నాలజీ విభాగం లీడ్ సైంటిస్ట్ డాక్టర్ భూపేంద్ర వర్మ ప్రకారం, మన కణాల లోపల ఒక రకమైన టగ్ ఆఫ్ వార్ ఉంటుంది. డెంగ్యూ వైరస్ ఒక దిశలో లాగుతుంది. తద్వారా అది పెరుగుతుంది. మన శరీరం దానిని ఆపడానికి మరొక దిశలో లాగుతుంది. ఎంఐఆర్133జీ వంటి శరీర రక్షకులకు మనం మద్దతు ఇస్తే, అది ఎక్కువ నష్టం కలిగించే ముందు వైరస్‌ను ఆపవచ్చు. అంటే, ఎంఐఆర్-133జీని పెంచడం లేదా అర్ఎంబిఎక్స్ ని ఆపడం నేర్పితే, డెంగ్యూ వైరస్ ను అరికట్టవచ్చంటున్నారు వైద్యులు.ఈ పరిశోధన నిర్వహించిన శాస్త్రవేత్తలు ఇది ఒక్క క్షణంలో పరిష్కరించగల సమస్య కాదని అన్నారు. దీనికి కొంత సమయం పట్టవచ్చు. డెంగ్యూను నివారించడానికి నిర్దిష్ట ఔషధం లేనందున, లక్షణాలను చూసిన తర్వాతే చికిత్స జరుగుతుంది. కానీ ఈ పరిశోధన ఫలితాలపై దృష్టి పెడితే, వైరస్‌ను ఆపగల ఔషధాన్ని తయారు చేయవచ్చు. ఇది డెంగ్యూ వైరస్‌ను కూడా పూర్తిగా నిర్మూలించగలదు.ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు.

# అలా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుంది: గడ్కరీ

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో అనివార్య పరిస్థితుల్లో దేశ విభజన జరిగిందన్నారు. "భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగింది. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా మారుతుంది" అని గడ్కరీ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.




## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి



**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో తొలగించడాన్ని సైతం ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి' అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. కాగా, బీహార్లో ఎన్నికల సంఘం హడావుడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. మరోవైపు ఈ జాబితా సవరణలోని లోపాలు ప్రతీ రోజూ బయటపెడుతూనే ఉన్నాయి. వీటిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయ. మరొకవైపు ఈసీ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ, అనర్హులైన ఓటర్లను తొలగిస్తూ, ఓటర్ల జాబితాను శుద్ధి చేసేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు వివరణ ఇస్తూ వస్తోంది.. అయితే ప్రతిపక్షాలు ఈ ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇంతలో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర, కర్నాటకలలో ఓటర్ల జాబితాలో ఓట్ల చోరీని ఆధారాలతో సహా బయటపెట్టడంతో పాటు బీహార్ లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపైనా పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు



**న్యూఢిల్లీ :** దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## ఢిల్లీలో వర్షబీభత్సం..

### బైక్‌పై చెట్టు కూలడంతో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. ఇవాళ తెల్లవారుజామున కురిసిన ఎడతెరిపి లేని కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఈ వర్షబీభత్సానికి కల్కాజీ ప్రాంతంలో ఓ బైక్‌పై భారీ చెట్టు కూలిపోయింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. సమీపంలోని మరో వాహనం కూడా దెబ్బతిన్నది. కాగా, ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో గురువారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు రాజధానిలోని కీలక ప్రాంతాలు జలమయం కావడంతో అనేక అండర్‌పాస్‌లు నీటమునిగాయి. మరోవైపు ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్‌లోని ప్రాథమిక వాతావరణకేంద్రంలో 13.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆయా నగర్‌లో 57.4మి.మీ, పాలెంలో 49.4 మి.మీ, లోధి రోడ్డులో 12 మి.మీ, ప్రగతి మైదాన్‌లో 9 మి.మీ, పూసాలో 5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ (%×వీణ%) తెలిపింది. వర్షం కారణంగా ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 23.6 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గినట్లు ఐఎండీ తెలిపింది. ఇది సాధారణం కంటే 3.2 డిగ్రీలు తక్కువ. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కుంగుతున్న రోడ్లు... కూలుతున్న డ్రైన్లు



**హైదరాబాద్ :** గత వారం రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ఎల్బీన గర్ నియోజకవర్గం లో ఏ డివిజన్ చూసిన అడుగడుగునా ప్రమాదం పొంచి ఉంది..... అసంపూర్తిగా మిగిలిన ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ముంపు సమస్య తీరకపోగా... మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాల వరద నీరు పారుతుండడంతో ఎక్కడ మ్యా న్ హోల్స్ తెరిచి ఉన్నా యో?...ఎక్కడ డ్రైనే జీ పొంగిందో? ఎక్కడ రోడ్డు కుంగుతుందో? తెలియని అయోమయ, ఆ భద్రత పరిస్థితి. ఎక్కడ కరెంట్ తీగలు తెగిపడుతాయో... ఎక్క డ కరెంట్ స్తంభాలు కూలి పడుతాయో అని ప్రజలు బిక్కుబిక్కున గడుపుతున్నారు. వాన వస్తే తమ ఇంటి నుంచి ఆచితూచి అడుగు లు వేస్తున్నారు. నియోజకవర్గంలో గత వా రం రోజులుగా ఇదే సమస్య వెంటాడుతుంది. సమస్యలను చక్కదిల్లాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు ఉత్సవ విగ్రహాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటూ ప్రజల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో వరద ముంపు పనులు, డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కొన్ని కాలనీల్లో ప్రారంభించి, మధ్యలో వదిలేయగా... కొన్నిచోట్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. భారీ వర్షాలు కురుస్తుండడం తో చాలా ప్రాంతా లు చెరువులను తలపిస్తున్నాయి. నీటిని తొ లగించేందుకు చాలాచోట్ల మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి. ఇటీవల టీకేఆర్ కమాన్ రో డ్డు పరిధిలో ఓ ఫుడ్ డెలివరీ బాయ్ నాలా లో పడి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయట పడ్డాడు. వరదలో రోడ్డు కనిపించకపో వడంతో వాహనదా రులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. హయత్ నగర్ జాతీయ రహదారి పై సర్వీస్ రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. శివారు ప్రాంతాలు, లోతట్టు కాలనీల్లో ముంపు నివారణకు ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. అయితే, పనులన్నీ వానాకాలం రాక ముందే పూర్తి చేయాలి, కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వివిధ కాలనీల్లో పనులన్నీ అసంపూర్తిగా మిగిలిన ఉంటున్నాయి. ముంపు నివారణ పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయి స్తున్నా... అధికారుల అలసత్వంతో సకా లంలో పనులు పూర్తి కావడం లేదు. వేసవికాలంలోనే డ్రైనేజీ పైప్ లైన్లు, నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు, ఓపెన్ నాలాల్లో పూడికతీత, కొత్తగా నాలాల నిర్మాణం చేపట్టి ముంపు సమస్యలను పరిష్కరించాలి. కానీ, జీహెచ్ఎంసీ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అజమాయిషీ లేకపోవడం... నిధులు సరిపోవడం లేదని... బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పూర్తి చేయడం లేదు. బీఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం వనస్థలిపురం, మన్సూరాబా ద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో అనే క కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ, ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలు సగంలో నిలిచాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు భారీ వర్షాలకు కుంగి, కూలిపోతున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేకపోవడంతో స్వల్పకాలంలోనే కూలిపోతున్నాయి. చైతన్యపురి, కొత్తపేట, గడ్డి అన్నారం, లింగోజిగూడ డివిజన్లలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. మరమ్మతు లు లేకపోవడంతో ప్రమా దకరం గా మారుతున్నాయి. వానాకాలంలో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆయా డివిజన్లలో చేపట్టిన బీటీ రోడ్లు కుంగిపోతున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్లు పనితీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాద్రికి ఐఎస్ఓ గుర్తింపు



**ఖమ్మం :** భద్రాచలం భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం దక్షిణాది అయోధ్యగా ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామనవమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రభుత్వం తరపున భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. నిత్యం వందలాది మంది భక్తులు రాములవారి దర్శనానికి తరలి వస్తారు. ఇదిలా ఉండగా తాజాగా భద్రాద్రి ఆలయం అరుదైన ఘనత సాధించింది. దక్షిణాది అయోధ్యగా వాసికెక్కిని భద్రాద్రి ఆలయానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ స్టాండర్డైజేషన్) గుర్తింపు లభించింది. ఆ వివరాలు..భద్రాచలంలో కొలువైన శ్రీసీతారా మచంద్ర స్వామి ఆలయం మరో అరుదైన ఘనత సాధిం చింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్వో గుర్తింపు లభించడం విశేషం. దీనికి సంబంధించి ఐఎస్వో 9001:2015, 220 00: 2018 సర్టిఫికెట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి మంగ వారం అందజేశారు. హైదరాబాద్‌లో ఆమెకి ఈ సర్టిఫికెట్లు అందజేశారు మంత్రి కొండా సురేఖ. ఈ రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు.. ఆహార భద్రత, ప్రసాదాల తయారీ, నిర్వాహణ స్థాయిల్లో మెరుగైన ప్రమాణాలు పాటించినందుకు గాను అందించినట్లు తెలిపారు.సర్టిఫికెట్ల జారీకి సంబంధించి గత నెల అనగా జులై 29న ఐఎస్వో బృందం భద్రాద్రి ఆలయాన్ని సందర్శించి గుడిలోని పలు విభాగాలను పరిశీలించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్వో గుర్తింపు లభించడంతో దేవస్థానం అధికారులు, వైదిక పరిపాలన సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి ఆలయానికి ఇప్పటికే ఎఫ్ఎస్ఎ స్ఎఐ గుర్తింపు కూడా లభించింది. ఇదే కాక కొన్ని రోజుల క్రితమే భద్రాద్రి ఆలయంలోని స్వామి వారి చిత్రాలకు సంబంధించి కాపీరైట్ హక్కులను సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఐఎస్ఓ సర్టిఫికెట్ రావడంపై భద్రాద్రి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఐఎస్ఓ గుర్తింపు అంటే.. ఒక సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దాని సేవలు, ఉత్పత్తులు, నిర్వహణ వ్యవస్థలను కలిగి ఉందని నిర్ధారించే ఒక గుర్తింపు. ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించడం అంటే ఆ సంస్థ నాణ్యత, భద్రత సమర్థతకు నిదర్శనంగా భావిస్తారు. ఐఎస్ఓ అనేది ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ప్రమాణాలను అభివృద్ధి చేసే ఒక స్వతంత్ర, ప్రభుత్వేతర అంతర్జాతీయ సంస్థ. ఈ గుర్తింపు లభించిన సంస్థలపై వినియోగదారులకు నమ్మకం ఉంటుంది. అలానే ఇవి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయనే భరోసాని కలిగిస్తాయి

# కనిపించకుండా దోచేస్తున్న ఆర్టీసీ



**నల్గొండ :** పండుగొస్తే ప్రయాణికులకు అవస్థలు కల్పిం చడం.. స్పెషల్ బస్సుల పేరిట భారీగా క్యాష్ చేసుకోవడం టీజీఎస్ఆర్టీసీకి పరిపాటిగా మారింది. మహాలక్ష్మి పథకం తెచ్చినప్పటి నుంచి ప్రయాణికులపై భారీగా భారం మోపుతున్నదిరాఖీ పర్వదినాన ఆడబిడ్డలకు సరిపోను ఉచిత బస్సు సర్వీసులను కల్పించని అదే ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో వెళ్లేలా పాచిక పన్నింది. ఆ ప్రత్యేక బస్సుల్లో ఉన్న చార్జీల కంటే సుమారు 30 శాతం వరకు అదనపు భారం మోపింది. దీంతో రాఖీ పండగకని ఇంటికి వెళ్లాలనుకుంటే అదును చూసి ఆర్టీసీ సంస్థ నిలువుదోపిడీ చేస్తున్నదని లక్షలాది మంది ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తంచేశారు. బస్టాండ్లలో ఉన్న రద్దీకి భయపడి పిల్లా పాపలతో వెళ్లిన ఎందరో ఆడబిడ్డలు ఖచ్చితంగా కూడా ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. బస్సెక్కాక అదనపు చార్జీలతో కండక్టర్లు కొట్టే టిక్కెట్లు చూసి అవాక్కవడం వారి వంతయింది. సాధారణ రోజుల్లో టికెట్ రూ.100 ఉంటే.. స్పెషల్ బస్సుల పేరుతో రూ.150 వరకు వసూలు చేశారు. రూ.200 టికెట్ ధర ఉంటే రూ.300 తీసుకున్నారు. నల్లగొండ నుంచి మిర్యాలగూడకు సాధారణ చార్జీ రూ.60 ఉండగా రాఖీ పండుగ సందర్భంగా రూ.120కి పెంచారు.డీలక్స్ లో రూ. 100 ఉన్న చార్జీని రూ. 240 స్పెషల్ పేరుతో వసూలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు రూ.200 ఉన్న చార్జీ రూ.310కి పెంచారు.కొన్నిచోట్ల రెట్టింపు టికెట్లతో క్యాష్ చేసుకున్నారు. పెరిగిన ధరలను చూపుతూ ప్రయాణికులను ఆర్టీసీ నిలువుదోపిడీ చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా వందలాది ఈ రాఖీకి ఆర్టీసీ కోట్లల్లోనే ఆర్జిస్తుందని, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం నష్టాలను పూడ్చుకునేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నదని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్లలోని 7 బస్ డిపోలు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. శుక్రవారం నుండి సోమవారం వరకు అన్ని బస్టాండ్లలో విపరీతమైన రద్దీ కనిపించింది. డిపోలకు ఏ బస్సు వచ్చినా చార్జీలతో సంబంధం లేకుండా సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు.గంటల తరబడి బస్సుల కోసం వేచిచూసిన వారు.. వచ్చిన ఒక్క బస్సును అందుకోవాలని పిల్లలను వెంటేసుకొని సీట్ల కోసం పరుగెత్తారు. ఇక ఉచిత బస్సులు కంటికి కనిపించడకపోవడంతో స్పెషల్ బస్సుల్లోనే ప్రయాణాలు సాగించారు. ఆయా డిపోల నుంచి రెగ్యులర్గా తిరిగే బస్సులను ఆపి.. వాటిల్లో కొన్నింటికి స్పెషల్ బోర్డులు తగిలించి తిప్పారని ప్రయాణికులు మండిపడ్డారు.నలగొండ ఆర్టిసి రీజియన్ పరిధిలోని ఏడు బస్సు డిపోల రాఖీ పండగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగా 8,9,10,11 తేదీల్లో స్పెషల్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న టికెట్ పై అదనంగా30 శాతం వసూలు చేశాం. స్పెషల్ బస్సుల్లో 4 రోజుల్లో 14 లక్షల మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో తొమ్మిది లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు ఉన్నారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా రూ.9 కోట్ల ఆదాయం వచ్చింది.

## భారీ వర్షాలు..

-మొదటిపేజీ తరువాయి

కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుంచి మూసీ నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ ఫుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది. అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా ఫూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా? వాహనాలకు ఆ రంగులేంటి?

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారని పేర్కొంది. చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో ప్రజలను అవస్థలకు గురిచేయడం, హడావుడి చేయడం ఎందుకని ప్రశ్నించింది. సరిహద్దుల్లో యుద్ధానికి వెళ్తున్నట్లు వాహనాలకు ఆ రంగులేంటని అడిగింది. ఇలానే చట్టవిరుద్ధంగా, కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తే కోర్టుకు రప్పించి.. కఠిన శిక్షలు విధించడానికి వెనుకాడబోమని తేల్చిచెప్పింది.

తన భూమిలో హైడ్రా చట్టవిరుద్ధంగా జోక్యం చేసుకుంటోందంటూ జూబ్లీహిల్స్‌కు చెందిన ఎస్.వెంకటేశ్వర్‌రావు ఏప్రిల్ 23న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై మరో ఇద్దరు పిటిషన్లు వేశారు. మొత్తంగా 6 ఎకరాల భూమి తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో ఉందంటూ హైడ్రా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.

**ఎఫ్‌టీఎల్ నిర్ధారించారా?**

హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ హైడ్రా తమ భూమిలో జోక్యం చేసుకునేందుకు యత్నిస్తోందని జూన్ 11న వెంకటేశ్వర్‌రావుతోపాటు మరో ఇద్దరు ధిక్కరణ పిటిషన్లు వేశారు. వీటిపై బుధ వారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మా సనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కోర్టు స్టేటస్‌కో ఆదేశాలు ఇచ్చినా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ లెక్కచేయలేదని, తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ను నిర్ధారించకుండానే దూకుడుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

వాదన లు విన్న న్యాయమూర్తి.. హైడ్రా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు.. హడావుడి నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. తాము నిలుపుదల ఆదేశాలు ఇవ్వని చెరువులున్న ప్రాంతాల్లో మునకపై ఏ చర్యలు తీసుకున్నారని, ఎఫ్‌టీఎల్‌పై ఇప్పటివరకు విధాన పరమైన నిర్ణయం తీసుకున్నారా అని నిలదీశారు. అనంతరం విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంపై కేటీఆర్ ఫైర్




**హైదరాబాద్ :** మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 545 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150–200 మీటర్లు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి. ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన అని కేటీఆర్ విమర్శించారు.

## రేవంత్ సర్కార్ విఫలం అయింది

**హైదరాబాద్:** మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆయన ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2–6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో –0.93% ఉంటే.. జూలైలో –0.44% కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

## భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి



సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.

## సంపాదకీయం

# పేదరిక నిర్మూలన అసాధ్యమా !

వేద భూమి భారతం. ప్రపంచ మానవాళికి నాగరిక నేర్పిన దేశం భారతం. భిన్నత్వంలో ఏకత్వం సువిశాల భారతం. పురాణ ఇతిహాసాల పునాదులుగా నిర్మితమైంది భారతీయ జీవన తత్వం. అతి పెద్ద ప్రజాస్వామ్యానికి చిరునామా భారతం. 142 కోట్ల అత్యధిక జనాభా నా దేశ స్వంతం. శాంతి, సహనం,సౌభ్రాతృత్వం, సామరస్యాలకు నెలవు భారతం. సవాళ్లు ఎన్ని ఉన్నా స్థిరంగా నిలబడింది నా భరతమాత. ఆర్థిక ప్రగతి రథం పరుగులు పెడుతున్న వేళ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టను పెంచుకుంటున్నది నా మాతృభూమి. సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా ముందడు వేస్తున్న భారతాన్ని పేదరికం, నిరుద్యోగం, అధిక జనాభా, అసమానతలు, అవిద్య, అనారోగ్యం లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్చున్నాయి. గత 78 ఏండ్లుగా సుస్థిర అభివృద్ధిని సాధించినా నేటికీ ఆకలి చావులు, వైద్య ఆరోగ్య సమస్యలు, నిరక్షరాస్యత దేశానికి శాపంగా కొనసాగుతూనే ఉన్నాయి. అత్యధిక యువశక్తి కలిగిన భారతదేశం రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలవడానికి అవిరళ కృషి చేస్తున్నది. ప్రపంచ పేదరిక అధ్యయనాల ప్రకారం, ప్రతి నిమిషానికి 44 మంది భారతీయులు పేదరిక కోరల్లోంచి బయట పడుతున్నట్లు తేలింది. గత రెండు దశాబ్దాలుగా దేశం రుచి చూస్తున్న సాంకేతిక విప్లవం, ఆర్థికాభివృద్ధి వల్ల పేదరికం 56 శాతం నుంచి 28 శాతానికి దిగువన చేరడం హర్షణీయం. దారిద్ర్య రేఖకు దిగువన 5.3 శాతం జనాభా ఉండగా పేదరికం మాత్రం 21.9 శాతం కన్న తక్కువగా నమోదు అవుతున్నది. ఒక వ్యక్తి గౌరవంగా జీవించడానికి అవసరమైన కూడు, గూడు, గుడ్డ లేని ప్రజలను పేదలుగా పిలుస్తున్నాం. ప్రపంచ బ్యాంక్ వివరణ ప్రకారం, కనీస ఆర్థిక వనరులు, విద్య, గౌరవం, ఆరోగ్య భద్రత, సురక్షిత తాగునీరు, పరిసరాలు పరిశుభ్రత, ఉద్యోగ ఉపాధులు లాంటివి లేని వారిని పేదలుగా గుర్తించడం జరుగుతోంది. ఒక వ్యక్తి రోజుకు 3.00 అమెరికన్ డాలర్ల కన్న తక్కువ ఖర్చు చేసినపుడు వారిని అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు వర్గీకరించారు. పేదరికం పెరిగితే అవిద్య, అశుభ్రత, అనారోగ్యం, ఆర్థిక అసమానతలు, పోషకాహార లోపం, ఆకలి చావులు, గృహవసతిలో కొరత, నిరుద్యోగం, బాలకార్మిక వ్యవస్థ లాంటి అవస్థలు పెరుగుతాయి. అనగా పేదరికం అనేది సమాజాన్ని పట్టి పీడించే బహువ్యాధి లక్షణంగా అర్థం చేసుకోవాలి. నీతి ఆయోగ్ వివరణ ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో తలసరి నెలసరి కనీస వ్యయం రూ 1,407/-, గ్రామీణంలో తలసరి నెలసరి వ్యయం రూ 972/- కన్న తక్కువగా ఉన్నట్లైతే వారిని పేదలుగా వర్గీకరించడం జరుగుతుంది. టెన్‌డూల్కర్ కమిటీ అధ్యయనం ప్రకారం, ప్రతి పౌరుడు దినసరి రూ62/- కన్న తక్కువ ఖర్చు చేస్తే పేదలుగా గుర్తించాలి. పేదరికానికి ప్రధాన కారణాలుగా అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం, వనరుల వినియోగంలో లోపం, ధరలు పెరగడం, నిరుద్యోగం, యువతలో నైపుణ్యాల కొరత, శ్రమ దోపిడీ, కాలం చెల్లిన సంప్రదాయాలు, పారిశ్రామిక ప్రగతి మందగించడం, అవినీతి, లింగ అసమానతలు, సామాజిక అవాంతరాలు, నిరక్షరాస్యత, కులమత విభేదాలు, రాక్షస రాజకీయాలు, ఓటు బ్యాంకు పాలనలు లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. గరీబీ హటావో నినాదం కొనసాగుతూనే ఉన్నది. అవినీతి అక్రమాలు కోరలు చాస్తున్నాయి. రాజకీయాలు భ్రష్టు పట్టి పోయాయి. మానవ సంబంధాలు ధనం జపం చేసేతున్నాయి. న్యాయ దేవత కళ్లకు గంతలు కట్టబడి ఉన్నాయి. నీతి, న్యాయం అను మాటలు అసమర్థుల నినాదాలుగా పరిగణించబడుతూ ఎగతాళికి గురి అవుతున్నాయి. ప్రజాధనం అవినీతిపరుల జేబుల్లోకి ఏరులై పారుతోంది. పథకాలు ఎన్ని అమలు చేసినా ఫలితాలు పాతాళానికి పడిపోతున్నాయి. మనిషి మానవత్వాన్ని మరిచి రాక్షసత్వాన్ని నెత్తిన ఎత్తుకుంటున్నాడు. పేదరికానికి విరుగుడుగా రేపటి భవ్య భారత నిర్మాణానికి ఉచిత విద్య, అర్హతకు తగిన పని కల్పన, వైద్య ఆరోగ్య పసతుల కల్పన, గృహ వసతి, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వనరుల కల్పన, పోషకాహార వినియోగం, లాభసాటి వ్యవసాయం, యువతకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, స్థానిక సంస్థల బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, ఉద్యోగుల జవాబుదారీతనం, అవినీతి లంచగొండితనాలకు తరిమి వేయడం లాంటి బహుముఖీన చర్యలను అమలు చేయడం జరిగితే భారత సరిహద్దులు దాటి పేదరికం తరుమబడుతుంది. అధిక యువ జనాభా భరతమాతకు మాత్రమే ప్రత్యేకం. మన యువత బాధ్యతగల నైపుణ్యతతో కూడి విద్యావంతులుగా ఎదిగి భరతమాత సేవలో పుణీతులు కావాలి, మనం ఎదుగుతూ, దేశం పురోగమించే విధంగా ప్రగతి రథ చక్రాలకు ఇంధనాలుగా మారాలి. 2047 నాటికి వికసిత భారత్‌గా ప్రపంచ దేశాల ముందు సగర్వంగా నిలబడాలి.

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్‌బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 - ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి.చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంతరాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి- పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ



ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు.

న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సౌర్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో-విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాధ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# క్యారక్టర్ ఆర్టిస్టుగా మారిన మిస్టర్

శ్రీహరి (ఆగష్టు 15, 1964 - అక్టోబరు 9, 2013) తెలుగు సినిమా నటుడు. ప్రతినాయకునిగా తెలుగు తెరకు పరిచయమై తరువాత నాయకుడిగా పదోన్నతి పొందిన నటుడు. శ్రీహరి మంచి వ్యక్తిత్వం కలిగిన నటుడు, సాయం కోసం తన దగ్గరకు వెళ్లిన వారికి లేదు అనకుండా సాయం చేసే గుణం కలిగిన మనిషి. శ్రీహరి తాత రఘుముద్రి అప్పలస్వామికి ఐదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామానికి వలస వచ్చారు. వీరిలో నాలుగవ కుమారుడు శ్రీహరి తండ్రి సత్యన్నారాయణ, తల్లి సత్యవతి. 1964 ఆగస్టు 15న జన్మించాడు. రోడ్డు పక్కన చిన్న పాక వేసుకొని సైకిలు షాపు, సోడాలు అమ్మి జీవనం సాగించారు. శ్రీహరికి శ్రీనివాసరావు, శ్రీధర్ అన్నదమ్ములు. శ్రీహరి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణ జిల్లా విజయవాడ సమీపంలో జన్మించారు. 1977 లో యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీహరి ఏడవ తరగతి ఉత్తీర్ణుడు అయినాడు. ఆయన తల్లిదండ్రులు గుడివాడకు చెందినవారు కాగా, తరువాత గ్రామంలోని అరెకరం భూమిని అమ్ముకొని హైదరాబాదుకు మకాం మార్చారు. అలా ఆయన చిన్నతనంలోనే బాలానగర్లో స్థిరపడ్డారు. స్టంట్ ఫైటర్‌గా శ్రీహరి కెరీర్‌ను ప్రారంభించాడు. ఆయన జిమ్నాస్టిక్స్లో అథ్లెట్ కూడా. సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు రైల్వే ఆఫీసర్ వంటి ఉద్యోగాలు లభించాయి, కాని ఆయన నటనా వృత్తిని కొనసాగించ డానికి ఆసక్తి చూపినందున ఆయన ఆ ఆఫర్లను తిరస్కరించాడు. ఏటా యలమర్రు గంగానమ్మ జాతరకు శ్రీహరి తప్పనిసరిగా వెళ్ళేవాడు. యుక్తవయసు నుండే శారీరక ధారుడ్యంపై ఎంతో ఆసక్తి కలిగి వుండేవాడు. ఉదయం చదువుకుంటూ, సాయంత్రం శోభన థియేటర్ ఎదురుగా ఉన్న అన్న శ్రీనివాసరావు షెడ్డులో మెకానిక్ గా పనిచేస్తూ ఖాళీ దొరికిన సమయంలో సినిమాలు శోభన థియేటర్ లో చూసేవాడు. హైదరాబాద్ లో నిర్వహించిన అనేక శారీరక ధారుడ్య పోటీలలో పాల్లొని 'మిస్టర్ హైదరాబాద్'గా ఏడుసార్లు అవార్డును సొంతం చేసుకున్నాడు. విశ్వ విద్యాలయం తరపున రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, బహుమతులు గెలుచు కున్నాడు. ఏషియన్ గేమ్స్ లో భారతదేశం తరపున ఆడాలనే కోరిక ఉన్నా అది తీరలేదు. 1986లో సినిమాలోకి స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన శ్రీహరి, అంచెలంచెలుగా నటుడిగా ఎదిగారు. 1989లో తమిళ సినిమా మా పిళ్ళై, తెలుగు 'ధర్మక్షేత్రం' చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన ఆయన విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా వివిధ



రకాలుగా రాణించాడు. పోలీస్ చిత్రంతో హీరోగా ఆయనకు మంచి పేరు లభించింది. హీరోగా చేసిన మొదటి చిత్రం 'పోలీస్' అయితే.. హీరోగా చేసిన చివరి చిత్రం 'పోలీస్ గేమ్' కావడం విశేషం. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చివరి చిత్రం తుఫాన్. 28 చిత్రాల్లో హీరోగా నటించాడు. రియల్ స్టార్‌గా ఖ్యాతి గడించారు. ఆయన దాదాపు వంద చిత్రాల్లో నటించాడు. జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్ర స్థాయి చాంపియన్ అయిన శ్రీహరి అథ్లెట్ కావాలను కున్నాడు. జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్‌లో పాల్గొనాల్సి ఉన్నా....సినిమాలపై మక్కువతో ఈ రంగంవైపు అడుగులు వేసాడు. దాసరి దర్శకత్వంలో వచ్చిన 'బ్రహ్మ నాయుడు'లో ఆయనకు తెలుగు సినిమాలో నటుడిగా అవకాశం దక్కింది. తాజ్ మహల్ చిత్రంలో పూర్తిస్థాయి విలన్ పాత్రలో కనిపించాడు. 2000వ సంవత్సరంలో వచ్చిన 'పోలీస్' చిత్రం ద్వారా హీరోగా పరిచయం అయ్యాడు. గణపతి, ఆయోధ్య రామయ్య, శ్రీశైలం, భద్రాచలం, హనుమంతు, విజయ రామరాజు చిత్రాల్లో హీరోగా నటించారు. హీరోగా చేస్తూనే క్యారెక్టర్ ఆర్టిస్టుగా నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బృందావనం, ఢీ, కింగ్, మగధీర, తుఫాన్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చు కున్నాడు. పృధ్వీపుత్రుడు సినిమా ద్వారా వెండితెరకు పరిచయమైన శ్రీహరి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరోగా ఎన్నో సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించాడు. రామ్ చరణ్ హీరోగా నటించిన మగధీరలో షేర్ ఖాన్ పాత్రతో అందరినీ ఆకట్టుకున్న శ్రీహరి, ఇటీవల రామ్ చరణ్ హీరోగా నటించిన తుఫాన్, రఫ్ (2014) సినిమాల్లో నటించాడు.సినిమాల్లో “తెలంగాణ యాస”కు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిన నటుడు శ్రీహరి. ఢీ, కింగ్, డాన్ శీను, బృందావనం, తుఫాన్ వంటి చిత్రాలలో ఆయన పలికించిన సంభాషణలు తెలంగాణ యాసలో ఉన్న సౌందర్యాన్ని ఆవిష్క రించాయి. నిజ జీవితంలో హైదరాబాదీ తెలంగాణ యాసలో ఆయన సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా సాగేది. శ్రీహరి 1991 లో డిస్కో శాంతిగా ప్రసిద్ధి చెందిన దక్షిణ భారత నటి శాంతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అక్షర. నాలుగు నెలలకే కుమార్తె అకాల మరణం చెందగా, తన కూతురు అక్షర పేరుతో ఫౌండేషన్ నెలకొల్పి, మేడ్చల్ పరిధిలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి ప్రజలకు మినరల్ వాటర్ ను అందించడంతో పాటు గ్రామంలో అనేక మౌలిక సదుపాయాల సాధనకు కృషి చేశాడు. తమ గ్రామానికి చెందిన శ్రీహరి రాష్ట్ర స్థాయికి ఎదిగి గ్రామం పేరును నలుదిశలా చాటినందుకు గర్వంగా యలమర్రు గ్రామ ప్రముఖులు 1989 సంవత్సరంలో శ్రీహరిని హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ప్రభుదేవా దర్శకత్వంలో తెరకెక్కుతున్న “రాంబో రాజ్‌కుమార్” సినిమా షూటింగ్ నిమిత్తం ముంబై వెళ్లిన శ్రీహరి, అక్కడ తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్టోబరు 9, 2013 న కాలేయ సంబంధ వ్యాధి వలన ముంబై లో కన్నుమూసాడు. 2005 లో నువ్వొస్తానంటే నేనొద్దంటానా చిత్రానికి ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారం అందు కున్నాడు. ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ సహాయ నటుడు అవార్డు (తెలుగు) - నువొస్తానంటే నేనొద్దంటానా (2005)బీ ఉత్తమ విలన్ గా నంది అవార్డు - తాజ్ మహల్ (1995)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - శ్రీ రాములయ్య (1998)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - పోలీస్ , రామ సక్కనోడు (1999)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు - విజయ రామరాజు (2000)బీ ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు - నువొస్తానంటే నేనొద్దంటానాకు (2005) లభించాయి.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి







**వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ.కోటి మంజూరు..**
**ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు..**
**సెలవుల్లో ఉన్న అధికారుల,సిబ్బంది వెనక్కు..**
**భారీ వర్షాలు,సహాయక చర్యలపై కలెక్టర్లు,ఎస్పీలతో రెవెన్యూ,విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**

**నారాయణపేట,ఆగస్టు14(సూర్యరేఖ)** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్ట ర్లు,జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం,ఆస్థి నష్టం జరగకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దాని కంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు తో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం మంచిర్యాల, భూపాలపల్లి ములుగు ఆసిఫాబాద్ పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్ సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడుతూ. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని,అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షిం చేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియ మించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు సిబ్బంది సెలవుల ను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్,మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు,లోలెవెల్ బ్రిడ్జీలు,కాజ్‌వేలు,లో తట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీ మీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించ వలసి వస్తుందని దీనికి శాశ్వతపరిష్కారం కోసం అక్కడున్న వారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ ని యంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ. అందరూ ఎంపీడీవో లు పంచాయతీ కార్యదర్శులు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని హెడ్ క్వార్టర్ మెయింటై న్ చేయాలని ఆదేశించారు. రాత్రివేళ పర్యవేక్షించాలని డిఎంహెచ్వోకు ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటు లో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను ఎస్.డి.సి.రాజేందర్ గౌడ్ జడ్.పి. సి.ఈ.ఓ.శైలేష్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాలవర్షాలకు చెరువులను తలపిస్తున్న పంట పొలాలు






**వాగులు వంకలు పొంగి పొర్లడం వలన వివిధ గ్రామాలకు రాకపోకలు అంతరాయం..**
**మారుమూల గ్రామాలలో గ్రామ కార్యదర్శులు,ఉపాధ్యాయులకు విధులకు ఆటంకం.**
**జాతీయ రహదారిపై పొంగిపొర్లుతున్న నీటిప్రవాహం..**
**నీట మునిగిన పెట్రోల్ బంకులు.**

**నారాయణపేట,ఆగస్టు14(సూర్యరేఖ)**
నారాయణపేట జిల్లా వ్యాప్తంగా రెండు రోజులు వరుసగ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు వాగులు వంకలు,లో తట్టు ప్రాతాలు బుధవారం రాత్రి కురిసినకుం భవర్షానికి పంట పొలాలు జలమయం కావడం వలన రైతులు ఆందోళన గురిఅయ్యారు. మారుమూల గ్రామాలకు వెళ్లే గ్రామ కార్యదర్శులు ఉపాధ్యాయులకు సమయానికివెళ్ల లేక విధులకు కొన్ని గంటలపాటు ఆటంకం ఏర్పడింది. మరికల్ మండల కేంద్రంలోని (మినీ ట్యాంక్ బండ్)అని పిలవబడే పెద్ద చెరువు నీటి సామర్థ్యం పెరగడంతో బెంగుళూరు నుండి హైదరాబాద్ వెళ్లే167 వ,జాతీయ రహదారిపై చెరువు రెండు అలుగుల నీరు దాదాపు 200 మీటర్ల పొడవున



నీళ్లు ప్రవహిస్తున్నడం వలన,పక్కనే ఉన్న రెండు పెట్రోల్ బంకులు నీట మునిగాయి. మరికల్ మండలం,పసుపుల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల చుట్టూ నీళ్లు నిలవడం వలన పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆటంకం ఏర్పడింది. పసుపుల గ్రామ కార్యదర్శి స్పందించి విద్యార్థులను గ్రామపంచాయతీ కార్యాలయంలో కూర్చో పెట్టడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో ఇలా జరగడం నాలుగవ సారీఅని విద్యార్థుల తల్లిదండ్రులు పత్రికా విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండల అధికారులు స్పందించి పాఠశాలలో నిలువ ఉన్న నీటిని తొలగించి విద్యా ర్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. అలాగే దన్వాడ మండల కేంద్రం నుండి కౌసన్ పల్లె,ఏంనోనిపల్లె,గున్ ముక్కుల,మంత్రోని పల్లె,గ్రామాలకు వెళ్లే దారిలో చెరువు అలుగు నీటి ప్రవాహం అధికం కావడంతో ఈ గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నీటి ప్రవాహం ఎక్కువ కావడం గ్రహించి ఏమినోనిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ సచిన్ అర్ధరాత్రి12గంటల ప్రాంతంలో గ్రామస్తులతో కలిసి ముందస్తుగా ఆయా గామా ప్రజలకు నష్టం వాటిల్లకుండ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను రహదారిపై దారికి అడ్డంగా ఉంచడం జరిగింది. రాత్రి కురిసిన అకాల వర్షానికి ఎటువంటి ఆస్తి నష్టము,ప్రాణనష్టం,జరగలేదని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ..




**నిజాంపేట,ఆగస్టు14(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ వివాహం స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో గురువారం జరిగింది. ఈ వివాహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్ వధువుకు పుస్తె మట్టేలను అందించారు. అలాగే బిజెపి నాయకుడు చల్మేటి నరేందర్,వధువు కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నసీరుద్దీన్,మాజీ సర్పంచ్ సంగుస్వామి,చల్మేటి శివప్రసాద్,రామచంద్రం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు టాపర్లను అందించిన డాక్టర్ మోహన్ నాయక్..




**నిజాంపేట,ఆగస్టు14(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఈ అకాల వర్షాల నేపథ్యంలో పూరి గుడిసెలో నివసిస్తున్న కొమ్మటరాజయ్య,దేవరాజ్,తండ్రి. నారాయణ,కోనేరు పోచవ్వ,గుమ్ముల లక్ష్మి,అరటి రేణుక,లను గురువారం లీలా గ్రూప్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్,టాపర్లను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వర్షాలకు పూరిగుడిసెలు ఉరుస్తుండడంతో పూరి గుడిసెలో నివసిస్తున్న నిరుపేదలకు అండగా ఉంటూ టాపర్లను అందిస్తూ వారికి నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తున్న మోహన్ నాయక్,ను మాజీ ఎంపీపీ సిద్ధరాములు శాలువాతో సన్మానించి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ మెట్టు వెంకట్,రమేష్,రాజు,శ్రీనివాస్ నాయక్ సులేమాన్ దేవేందర్ నాయక్,బాబు నాయక్,దేవరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..




**నిజాంపేట,ఆగస్టు14(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ,వివాహానికి గురువారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, సహకారంతో వధువు వివాహానికి గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,మాజీ సర్పంచ్ సంగు స్వామి,లచ్చపేట రాములుగౌడ్,బజార్ చిన్న తిరుమలగౌడ్ మావూరం వినయ్,నగేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మేనల్లుడు వివాహ వేడుకలకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు..

**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** విజయవాడలో బుధవారం రాత్రి జరిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమా ర్ గౌడ్ మేనల్లుడు పవన్ రాజ్,సాయి శృతి వివాహ వేడుకలలో ఉప్పల్ నియో జకవర్గం సీనియర్ కాంగ్రె స్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి,గడ్డం రవి కుమార్,లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మూసి పరివాహక ప్రాంతాలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు





**అప్రమత్తంగా ఉండాలని సూచించిన తవిడ బోయిన గిరిబాబు,నాయకులు**

**ఉప్పల్,ఆగస్టు14(సూర్యరేఖ)** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం మూసి పరివాహక ప్రాంతం,రామంతపూర్ భగాయత్ కాలనీలలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు ఆధ్వర్యంలో నాయకులు పర్యటించి పరిస్థితిని తెలుసుకొని స్థానికులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవలసిన సూచనలను వారికి తెలియ జేశారు.మూసి పరిహారక ప్రాంతంలో వరద నీరు పెద్ద ఎత్తున వస్తుండడంతో జాగ్రత్తలు పాటించాల ని స్థానికులకు వివరించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తామని వారికి తెలిపారు. రెండు రోజులపాటు పెద్ద ఎత్తున భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు సూచించే సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళిగౌడ్,పబ్బోజు భిక్షపతిచారీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టి.ప్రవీణ్ కుమార్,స్థానిక నాయకులు,వాసులు కాసింగౌడ్, సోమేశ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ







**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల,ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్ సిసి యూనిట్,ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం"హర్ ఘర్ తిరంగా"ర్యాలీని కళాశాల నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల డైరెక్టర్ రెవ.బ్రదర్ జాన్ కల్లరక్కల్ ప్రారంభించా రు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం. ప్రశాంత్,నవీన్,సంతోష్,లు ర్యాలీలో పాల్గొన్నా రు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ త్రివర్ణ పతాకాలను ఊపుతూ, "ప్రతి ఇంటా జెండా ఎగరాలి" అనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

# ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నారాయణపేట జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతమ్.



**నారాయణపేట ఆగస్టు14(సూర్యరేఖ)** రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల నారాయణపేట జిల్లాలో పలు చెరువులు,కుంటలు,వాగులు నిండిపోవడంతో అలుగులు పారుతున్నాయి.గురువారం ఉదయం ప్రజల భద్రత పరిస్థితులను జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతమ్ స్వయంగా ధన్వాడ మండలంలోని పాతపల్లి వాగు రోడ్డుపై ప్రవహిస్తున్నందున మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు మహబూబ్ నగర్ నారాయణపేట ప్రధానరహా దారిపై అలుగు పారుతున్న సందర్భంగా పరిశీలించి అక్కడ ప్రజలతో స్వయంగా మాట్లాడి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు ఉన్నందున వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్,గ్రామపంచా యతీ అధికారులు,పోలీస్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే బయటికి రావాలని లేకుంటే ఇంట్లోనే ఉండాలని ఎస్పీకోరారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు మట్టి మిద్దె ఇంట్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పలు చెరువులు అలుగు పారుతున్న సందర్భంగా ప్రజలు, పిల్లలు ఎవరు వెళ్లకుండ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అలుగు పారుతున్న దగ్గర ప్రజలకు పోవడానికి వీలులేకుండా బారికెట్స్, వాహనాలను అడ్డుగా ఉంచి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నిర్విరామంగా కురుస్తున్న వర్షాల వల్ల సంబంధిత రెవెన్యూ మున్సిపల్ అధికారులతో పోలీసులు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ప్రాణనష్టం ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ప్రమాదం అంచున పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు,కుంటల దగ్గరకు పిల్లలు,పెద్దలు వెళ్లరాదని,రోడ్లపై నీటి వరద ప్రవహిస్తుంటే ప్రజలు వెళ్లరాదు అని వాహనాలు నడపరాదని సూచించారు.కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని ముఖ్యంగా వ్యవసాయదారులు జాగ్రత్తలు తెలిపారు.కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు,పశువులను కాయడానికి వెళ్ళవద్దని సరదాగా సెల్ఫీ ఫోటోలు తీయడానికి ఈత కొట్టడానికి వెళ్లరాదని ఎస్పీ కోరారు.జిల్లా పరిధి లో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు డయల్ 100 కి లేదా 24o7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో పలు వాగులు అలుగుపారి పొంగిపొర్లుతున్న సందర్భంగా అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట,ఆగస్టు14(సూర్యరేఖ)** ఆగస్టు15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లాపోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ.యోగేష్ గౌతమ్,తో కలిసి గురువారం పరిశీలించారు. రానున్న 24 గంటలలో భారీవర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఏర్పాట్లను చేయాలని,పరేడ్ మైదానం లో సాయుధ పోలీసుల కవాతును బాగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.వేడుకలను తిలకించడానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని,స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూఎస్.శ్రీను,అదనపు ఎస్పీ. ఎండి రియాజ్ హుల్ హక్,ఆర్.డి.ఓ.రాంచందర్,డి. ఎస్.పి.సిఐ శివశంకర్,ఆర్ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి..**

**మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి**



**నారాయణపేట ఆగస్టు 14(సూర్యరేఖ)** విద్యుత్ తీగలు వాగులు నదుల దగ్గరికి వెళ్లొద్దు.మాజీ ఎమ్మెల్యే ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలు, వృద్ధులు ఇంటి బయటకు వెళ్లకుండా చూసుకోవాలని కోరారు.విద్యుత్ తీగలు తెగిపోయిన ప్రాంతాలకు దరిచేరరాదని,అలాగే చెరువులు, వాగులు,నదుల దగ్గరికి వెళ్లరాదని హెచ్చరించారు.వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని,ప్రజల భద్రత కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

## స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్






**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** నాచారంలో స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెన్స్ట్రుల్ అవేర్నెస్ క్యాంపెన్ లో బియాన్ డోనర్స్ ద్వారా అడలోసెంట్ గర్ల్స్ కి 60 మంది అమ్మాయిలకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రెసిడెంట్ గ్రేస్,జనరల్ సెక్రెటరీ గంగారావు సత్యపాల్,ట్రెజరర్ లాజరస్,అడ్వైజర్ శాంసన్,మేరీ, కిట్స్ స్పాన్సర్ శివమణి స్థానిక లోకల్ లీడర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సొసైటీ సభ్యులు పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలలి





## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,ఆగస్టు14 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం కంసానిపల్లి నుండి యమునొనిపల్లె పాతపల్లి వాగులను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండ ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతు. జిల్లాలో ఆగస్టు17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకుసూచించారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి ఓ.రాం చందర్ ఎంపీడీవో తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరణాలకు అడ్డా మారిన బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వం ఆసుపత్రి





**బెల్లంపల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు నాయకురాలు దార కళ్యాణి ఆరోపణ**

**బెల్లంపల్లి,ఆగస్టు14(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోనీ ప్రభుత్వ వైద్యశాల గవర్నమెంట్ హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రిలో గోలేటికి చెందిన నిండు గర్భిణీ ప్రసవం కోసం రావడం బెల్లంపల్లి వైద్యశాలకి వచ్చినటువంటి గర్భిణిని ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం సంభవించింది. గర్భిణీ ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే నొప్పులు పడుతూ ఉండడం జరిగింది.సరైన సమయానికి ప్రసావం జరగక కడుపులోనే బాబు చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ వెంటనే ఆస్పత్రి కి వెళ్లడం జరిగింది. బాధితుల కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి వారికి జరిగిన విషాదాన్ని తెలుసుకోవడం జరిగింది.అలాగే బెల్లంపల్లి100 పడకల ప్రభుత్వ వైద్యశాల యాజమాన్యం సూపర్డెంట్ ని కలిసి మాట్లాడడం జరిగింది.ఇంతకముందు కూడా బూడిది గడ్డ బస్తీకి చెందినటువంటి ఒక గర్భిణీ స్త్రీకి కూడా ఇలాగే జరిగింది.గోల్ బంగ్లా బస్తీకి సంబంధించినటువంటి వృద్ధురాలు వైద్య సిబ్బంది లేక పరికరాలు పనిచేయక మరణించింది. వైద్యము వికటించడం వల్ల రడగంబాల బస్తికి చెందినటువంటి మహిళ కొన్ని నెలల క్రితం ఒక మహిళ మరణించారు. అనంతరము పాముకాటు గురైన బాలుడు అదేవిధంగా గతంలో కూడా ఒక మహిళా గర్భంతో వచ్చిన అనంతరం కూడా బాలుడు చనిపోవడం జరిగింది.ఇలా ఎన్ని మరణాలు నమోదు అయ్యాయి కూడా స్పందించని ప్రభుత్వ యంత్రాంగం.ఇట్టి ప్రమాదానికి సమగ్ర విచారణ జరిపించాల్సింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాసుపత్రిని నమ్ముకొని వచ్చినటువంటి గర్భిణిని మరియు రోగులకి (పేషెంట్లకు) ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన వైద్య సిబ్బందిని పట్టించుకోవాల్సిన బాధ్యత బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించినటువంటి ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇప్పటికైనా స్పందించి కావలసినటువంటి సామాగ్రిని సమకూర్చి సంబంధించినటువంటి సిబ్బంది ఉండాల్సిందిగా పేద ప్రజలకి ఇబ్బందులు కలగకుండా ఆస్పత్రిలో సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గుమాస కమల,ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి,షేక్ గౌస్ బాబా,ప్రణయ్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## చిన్నారికి జాతీయ పతకం ఆవశ్యకతను వివరిస్తున్న సతీష్ బాడ్ల..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు14(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల హర్ గర్ తిరంగా కేంద్ర నినాదాన్ని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టి ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలని కోరుతూ. జియాగూడ డివిజన్ వాల్మీకి నగర్ లో గల అయన ఇంటిపై జాతీయ పతకాన్ని ఎగురవేసి చిన్నారులకు జాతీయ పతకం ఆవశ్యకతను చిన్నతనం నుండి వివరించాలన్నారు.

## నిరాధార ఆరోపణలు చేసేవారిపై ఎన్నికల సంఘం కఠినంగా ఉండాలి



**ఉమా మహేందర్**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు14 (సూర్యరేఖ)** రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమని ఆరోపణల పై ఇప్పుడు ఎన్నికల సంఘం ఆధారాలు కోరుతోందని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటకలోని మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఓట్లు చోరీ అయ్యాయని ఆరోపించారని ఆ నియోజకవర్గం బెంగళూరు సెంట్రల్ లోక్సభ పరిధిలోకి వస్తుందని తెలిపారు.ఈ ఓట్ల అవకతవకల కారణంగానే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారని ఆయన వ్యాఖ్యానించారన్నారు.కాగా ఈ ఆరోపణలపై ఇప్పుడు ఎన్నికల సంఘం ఆధారాలు కోరుతోందని దాన్ని మేము స్వాగతిస్తున్నామని ఉమా మహేందర్ తెలిపారు. భారతదేశంలో 1951-52లో మొదటిసారి ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఒక వ్యక్తి ఒక ఓటు అనే సూత్రం కఠినంగా అమలులో ఉందని స్పష్టం అవుతుందన్నారు.ఒక ఓటరుకు బహుళ ఓట్లు ఉన్నాయని రుజువు చేసే సాక్ష్యాలు ఎవరి వద్దనైనా ఉంటే,వాటిని అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఈసీ కోరిందని ఆధారాలు లేకుండా కోట్లాది మంది ఓటర్లను 'చోరులు'గా అభివర్ణించడం లక్షలాది మంది ఎన్నికల సిబ్బంది పారదర్శకతను ప్రశ్నించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని ఉమా మహేందర్ పేర్కొన్నారు.ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు.ఇకపై ఎన్నికల సంఘం ఇలాంటి ఆరోపణలు చేసేవారిపై,ఆధారాలు లేకుండా కేవలం వాదోపవాదాలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరం అని ఈసీ హెచ్చరించిందన్నారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష నాయకుల ఆరోపణలకు ఎన్నికల సంఘం దృఢమైన వైఖరితో స్పందించడం భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేసేవారికి గుణపాఠమని ఉమామహేందర్ అన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన18వ వార్డు ప్రజలు..

**బెల్లంపల్లి వార్డు సమస్యలు పరిష్కరించాలి..**



**బెల్లంపల్లి,ఆగస్టు14(సూర్యరేఖ)**భారీ వర్షాల నేపథ్యంలో కాలనీలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన పలు వార్డుల్లో పర్యటించారు. 18వ వార్డులో పర్యటించినప్పుడు కాలనీవాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కొత్త సీసీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాలన్నారు. రోజూ వీధులను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ను కోరారు.కమిషనర్ రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. వార్డులో ఉన్న సమస్యలన్నీ త్వరగా పరిష్కరిస్తామని,అలాగే భారీ వర్షాల కారణంగా ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తమకు ఫోన్ చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి నేత మేకల దయాసాగర్ రెడ్డి..



**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో పిపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన "తిరంగా ర్యాలీ"లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్,రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి,లతో కలిసి బిజెపి నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేకల దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ...దేశ ప్రజలకు ముందుగా స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలుగా అందరం సామూహికంగా వేడుకలను బడిలో లేదా ప్రభుత్వ సంస్థలలో జరుపుకున్నాము కాని,మన దేశ ప్రధాని నరేంద్రమోది 2022 సం౹౹ నుండి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసే విధంగా మరియు ప్రతి పౌరుడికి మరింత బాధ్యతను అలాగే మన జాతి అయిక్యతను చాటే విధంగా ఈహర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం చాలా హర్షణీయం అని పేర్కొన్నారు.అలాగే మన దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ తన మతాన్ని, కులాని మరిచి తమ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం అని తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ విజయ వంతం..

**సి.హెచ్.ఓ.నారాయణ.**



**నారాయణపేట,ఆగస్టు14 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీ.బీ ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.హెచ్.ఓ.నారాయణ మాట్లాడుతూ. ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపులో మొత్తము171 మంది పేషంట్లకు స్క్రీనింగ్,లు 134 మందికి పేషంట్లకు ఎక్స్రే తీయడం జరిగిందన్నారు. పేషంట్లకు హెచ్బిహెచ్బిఎస్ ఏజీ ఆర్బిఎస్ హెచ్ ఐవి బీ.పీ.వీడి ఆర్ఎల్ టెస్టులను చేయడం జరిగిం దన్నారు.అందులో 21 మంది పేషెంట్లును పాజిటివ్ గా గుర్తించబ డినట్లు సిహెచ్ఓ నారాయణ తెలిపారు.పేషంట్లకు మందులు అందజేసి వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం టీ.బీ.ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు విజయవంతంగా అయినందుకు డాక్టర్లందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఐశ్వర్య కనిగిరి డాక్టర్ షీలా హరిచందనరెడ్డి డాక్టర్ సూర్యభరత్ సింహా రెడ్డి, డాక్టర్ అమీర్ సోహెల్,పిహెచ్ సిసి బ్బంది పి. నారాయణ సిహెచ్ ఓ కిష్టమ్మ,సూపర్ వైజార్ శ్రీనివాసరెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్స్ నర్మదా, ఎల్లమ్మ,టీ బీ సిబ్బంది,కృష్ణ వేణి ఎస్టిఎస్.శ్రీధర్,ఎస్టి ఎల్ఎస్ దామరగిద్ద,క్యాతన్ పల్లి వత్తుగుండ్ల సెంటర్ల ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# కన్నాల ఎర్ర చెరువును రియల్ ఎస్టేట్ కబ్జాకోరల నుండి కాపాడండి







**సింగరేణి కార్మిక ఐక్య వేదిక నాయకుల డిమాండ్..**

**బెల్లంపల్లి,ఆగస్టు14 (సూర్యరేఖ)** కన్నాల ఎర్ర చెరువును సందర్శించి పరిశీలించిన సంయుక్త కిసాన్ మోర్చా-సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు,వృధాగా పోతున్న వేల క్యూసెక్కుల నీరు.ఎర్ర చెరువును వెంటనే పునరుద్ధరించాలి సంయుక్త కిసాన్ మోర్చా - సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు.కన్నాల చెరువు కింద భూములకు సాగునీరు అందించే,మత్స్యకారులకు చేపల పెంపకం ఉపాధినిచ్చే చెరువును,గీతా కార్మికులకు ఉపాధినిచ్చే తాడి చెట్లను,సైతం గతంలోనే కూకటివేళ్లతో తీసివేశారు.దీనిపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు జరిమానాలు విధించి చేతులు దులుపుకున్నారు. రియల్ ఎస్టేట్ కబ్జాకోరుల నుండి ఎర్ర చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు.కన్నాల ఎర్ర చెరువుకు పైన సుబ్బారావు తోటలో మరొక రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్లాట్ల బిజినెస్ నడుస్తుంది.దీంట్లో కూడా ఒక చెరువు ఉంది దీనికి కూడా గండి కొట్టారు.ఇవి రెండు కూడా లింకు చెరువులు కరోనాకాలంలోనే అవకాశాన్ని అదునుగా చేసుకొని చెరువు కట్టకు గండి కొట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇరిగేషన్ రెవెన్యూ,బెల్లంపల్లి సబ్ కలెక్టర్,జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం. పురాతన చెరువైన ఎర్ర చెరువును గతం నుండి బడా భూయజమానికి అనుకూలంగా క్రమంగా కుదిస్తూ చెరువు విస్తీర్ణాన్ని తగ్గించి లంచగొండి అధికారులు ఆప్రాంత బడాభూ యజమానికి అనుకూలంగా రికార్డులు తయారు చేయించుకొని ఎర్ర చెరువును కబ్జాకు గురిచేశారు. ఇప్పుడు తిరుమల హిల్స్ యజమాన్యం ఏకంగా చెరువుకు గండి కొట్టడం ద్వారా నది భూగర్భంలోనే ఇండ్లు నిర్మించుకుంటూ ఎఫ్ టిఎల్,లెవెల్ లో ప్లాట్లు విక్రయిస్తున్నారు.ముంపుకు గురి కాకుండా ఉండడానికి ఏకంగా చెరువుకే గండి కొట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్న దీనిపై కన్నాల, లక్ష్మీపూర్ ప్రజలు,మాజీ సర్పంచు ఫిర్యాదు చేసినప్పటికీ దున్నపోతుపై వాన పడ్డట్టుగా స్పందించకుండా ఉంటున్నారు.అంటే అధికారులు రియల్ ఎస్టేట్ యజమాన్యాలు ఎంత మిలా ఖాతా అయ్యారు అనేది అర్థం చేసుకోవచ్చు. తమకేది బాధ్యత లేదన్నట్టుగా వ్యవహరిస్తున్న వీరికి సహకరించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల పై, విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బెల్లంపల్లి శాసనసభ్యులు ఈ ఎర్ర చెరువు ఆక్రమణపై సమగ్ర విచారణకు ఆదేశించి సంబంధిత అధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరుతున్నామని తెలిపారు. లేనిపక్షంలో కన్నాల లక్ష్మీపూర్, మత్స్యకారులు,గీత కార్మికులతో చేపట్టే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎండి. చాంద్ పాషా టిడిపి పట్టణ అధ్యక్షులు మనీరామ్ సింగ్, సిపిఐ ఎమ్ఎల్ రెడ్ స్టార్ నాయకులు గోగర్ల శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబాల. మహేందర్ టిడిపి పట్టణ నాయకులు బొల్లు మల్లయ్య శంకర్,వేల్పుల శంకర్,దాసరి కుమార్ దుగుట రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశివ అభయాంజనేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** శ్రీశివ అభయాంజనేయ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ సాయిబాబానగర్‌లో శ్రీశివ అభయాంజనేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపనలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంతు గౌడ్,మధుసూదన్ రెడ్డి, టీ.చిన్న,రమేష్‌రెడ్డి, రాజా లింగం,మదన్,ఎన్ను శంకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అత్తాపూర్ డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర..





**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ):** భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగ యాత్రలో భాగస్వాములు కావాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అత్తాపూర్ డివిజన్ కేశవ్ నగర్ కాలనీలో హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు.పంద్రాగస్టు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి జాతీయ జండాను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని యువత దేశభక్తి కలిగి ఉండాలన్నారు.దేశ ప్రజలంతా పండుగగా జరుపుకునే ఈ కార్యక్రమంలో పిల్లలు,పెద్దలు కలిసి నిర్వహించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగరవేసి సెల్ఫీని అనే వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. రాబోవు తరాలకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి ప్రసంగాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నరసింహ సుల్గే మల్లేష్,సాబాద విజయ్ కుమార్,సాయి యాదవ్,లంబాడీ వెంకటేష్,రాజు గౌడ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ట్యాంక్‌బండ్‌పై ప్రజలు అంతా ఒక్కటైన ఉత్సాహంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్,బండారు శ్రీవాణి వెంకట్రావు,వేముల తిరుపతయ్య కల్మకల లింగం శీలంసుధా పాల్గొని, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహాన్నినింపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,ప్రతి ఇంటా జాతీయ పతాకం ఎగరాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు.

## ఘనంగా శ్రీఅభయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వల్లందాసు మహేష్ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,ఆగస్టు14 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీఅభయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వల్లందాసు మహేష్ జన్మదిన వేడుకలు అభిమానులు,కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది, కులబాంధవుల మధ్య ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ మహేష్‌ను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలు డాక్టర్ మహేష్ ఇలాంటి జన్మదిన వేడుకల్లో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ వల్లందాసు మహేష్ మాట్లాడుతూ...తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామల నాగరాజు,యెన్నం రాజేందర్,దాసు సురేష్,గుజ్జరి శేఖర్,తమల శ్రీను రాచకొండ శివ కుమార్ అరవింద్ గుణాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంసీ ప్లాంట్లను తొలగించాలి..

**సిటిజన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మహ్మద్**



**మణికొండ,ఆగస్టు14(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే ఆనంద హోమ్స్ లెగసీ నివాస సముదాయంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెడిమిక్స్ కాంక్రీట్ కర్మాగారం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్య పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని సిటిజన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మహ్మద్ డిమాండ్ చేశారు.ఈ ప్లాంట్ నుండి వెలువడుతున్న ధూళి,పొగ కారణంగా బయోత్ కాలనీ,పయనీర్ కాలనీ శ్రీకృష్ణ రెడ్డి ఎంక్లేవ్,ఈవీవీ కాలనీ,సైబర్ ఈ పార్క్ పుప్పాలగూడవాసులు ఆరోగ్యపరంగా హాని కలుగుతున్నట్లు తెలిపారు.అదే సమయంలో అనంద హోమ్స్ సమీపంలోని 100 అడుగుల ప్రధాన రహదారి (బటర్‌ఫ్లై సర్కిల్ నుండి అలిజాపూర్ వరకు) భారీ వాహనాల రాకపోకల వలన పూర్తిగా దెబ్బతిని ప్రయాణాలకు అశక్తిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.సరైన నికాశ వ్యవస్థ లేకపోవడం వలన,రహదారులపై నీటి నిల్వలు ఏర్పడి,నివాసితుల జీవన ప్రమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్టు వారు తెలిపారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,మణికొండ మున్సిపాలిటీ తక్షణమే స్పందించి బాధ్యతాయుత చర్యలు తీసుకోకపోతే,ఆర్ఎంసీ ప్లాంట్‌ను మూసివేయించేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి తప్పదని వారు హెచ్చరించారు.వినతిపత్రం అందించిన వారిలో సిటిజన్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,కార్యవర్గ సభ్యుడు బొద్దు శ్రీధర్ మాజీ 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్,వంశీ (అనంద హోమ్స్) రామ్మోహన్ (పయనీర్ కాలనీ ఉపాధ్యక్షులు),ఫైజ్,అతిఫ్ సైఫ్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర




**బీజేపీ మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మన దేశ భక్తిని చాటుతుందని,ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదాన్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ హర్ ఘర్ తిరంగా పేరుతో తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు అభిమానులు జాతీయ పతాకాలను పంపిణీ చేస్తూ,ప్రతి ఇంటిపై వాటిని ఎగరేయాలని ప్రజలకు ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాల ద్వారా దేశభక్తి,జాతీయ ఏకతా భావన పెంపొందించడం లక్ష్యమన్నారు.యువతకు స్ఫూర్తి ధైర్యం త్యాగం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనతో నిండిన ఆయన జీవితం యువతకు ప్రేరణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నేత అడికె రాజు ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజునర్సింహ,బళ్ల శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నేత ఎం.ప్రభాకర్ మైలార్దేవ్‌పల్లి-1 డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్ గూడూరు అంజి కొండాల బీజెవైఎం నేత మహేష్,గుర్రం గణేష్ సాయి గుప్తా రెహ్మత్ డి.వేణు కుమార్ పి.రవి సురేష్ యాదవ్ జె.వినయ్ ఎస్.వినయ్ చరణ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోని రాంనగర్ బ్రిడ్జి సందర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,ఆగస్టు14(సూర్యరేఖ)** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ కాలువ నిన్న పొంగిపొర్లి ఉధృతంగా ప్రవహించి,వరద నీరు ప్రజల ఇండ్లలోకి చేరింది.ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగడ్డం వినోద్ వెంకటస్వామి సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు.తక్షణం కాంట్రాక్టర్‌ను పిలిపించి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కి చైన్ మిషన్ సహాయంతో కాలువలోని పూడిక తొలగించి, వరద ముప్పును తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తి వాసులందరికీ ఎమ్మెల్యే హామీ ఇస్తూ, సమస్యలపై వినతిపత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల మల్లయ్య పట్టణ అధ్యక్షుడు బండి రాము కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు,శ్యామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు శ్రీనివాస్ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ లో పర్యటించిన గ్రేటర్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్






**మ్యాన్‌హోళ్లను తెరవకండి..**
**అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు..**

**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సహాయక చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని గ్రేటర్ కమిషనర్ ఆర్.వి కర్ణన్ సూచించారు. గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్,దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,ఇతర అధికారులతో కలిసి రాజేంద్రనగర్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.హిమాయత్ సాగర్ 8 గేట్లు తెరవడంతో రాజేంద్రనగర్ డివిజన్లోని హైదర్ ఎన్వేవ్ మీదుగా వరద ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో అధికారులు దాదాపు 15 ఇళ్లల్లోని ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ,రాజీవ్ గృహకల్ప ప్రాంతాలను సందర్శించి ఇన్నర్ రింగ్ రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని పరిశీలించారు.జల్ పల్లి కొత్తచెరువు నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో ప్రయాణికులు పడుతున్న అవస్థలు తెలుసుకొని వరద నీటిని పక్కదారి మళ్ళించారు. వర్షానంతరం చర్యల్లో భాగంగా ప్రధాన రోడ్లపై నిలిచిన నీటిని త్వరితగతిన తొలగించాలని అధికారులకు సూచించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని చెప్పారు.నగరంలో వర్షాల నేపథ్యంలో హైఅలెర్ట్ గా ఉన్నామని ఉద్యోగులు, సెలవులు రద్దు చేశామన్నారు. ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించామని,రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్,స్థానిక తహసీల్దార్‌లు చూసుకుంటున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ కి అప్లికేషన్,కంట్రోల్ రూమ్ మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందిస్తున్నామన్నారు.మ్యాన్ హోల్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దని సూచించారు.మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్‌కు విభాగాల అధికారులు,ప్రజలు తెలియజేయాలని సూచించారు.ట్రాఫిక్ చోకింగ్ పాయింట్‌లపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని,ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్,హైడ్రాతో సమన్వయం చేసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పేర్కొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి..

**హర్ ఘర్ తిరంగా యాత్ర కన్వీనర్ హరికిషన్ జి**



**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంట్లో నిర్వహించి దేశభక్తిని చాటాలని హర్ ఘర్ తిరంగా యాత్ర కన్వీనర్ హరి కిషన్ జి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా యాత్రను శివరాంపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన దేశ ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబూరావు,సోల్జర్ రెడ్డి, మేకల వనితరెడ్డి జనరల్ సెక్రటరీ ఎస్.రాజశేఖర్ రెడ్డి,రాహుల్ రెడ్డి మల్లేష్ చారి రజినీకాంత్ తిరుమలేష్ వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి సరితరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి సన్నీరెడ్డి పద్మావతి రాకేష్ గౌడ్ అంభిక యాదయ్య రమాకాంత్ గణేష్ ప్రకాష్ రెడ్డి,రాజునాయక్,నాయకులు పాల్గొన్నారు.

## మూసీ వరదలో యువకుడు గల్లంతు..



**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ జలాశయం నీటిమట్టం పెరిగిపోయింది. గురువారం అధికారులు 9 గేట్లను తెరిచి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. దీంతో మూసిలోకి హిమాయత్ సాగర్ నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.గురువారం ఉదయం 12 గంటలకు ఓ వ్యక్తి ఉధృతంగా ప్రవహిస్తున్న మూసిలో చిక్కుకున్నాడని పోలీసులకు సమాచారం అందింది.ఈ విషయం అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో కలకలం సృష్టించింది.సమాచారం అందిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఎన్డీఆర్ఎఫ్,ఫైర్,హైడ్రా సిబ్బంది హైదర్ గూడకు చేరుకున్నారు.ఇద్దరు యువకులు తీసిన వీడియో కాస్త వైరల్ కావడంతో అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతానికి ప్రజలు తరలివచ్చారు. పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ ఫైర్,హైడ్రా సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడ ఎవరూ లేరని చెట్టుకొమ్మలు నీటిపై తేలియాడుతున్నాయని ధృవీకరించారు.వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని రాజేంద్రనగర్ పోలీసులు విచారిస్తున్నారు.

## ఆస్ట్రేలియాకు చెందిన వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో బి.ఎస్సి అగ్రికల్చర్ డ్యూయల్ డిగ్రీ కోర్స్ లో ప్రవేశాల కోసం ఈ నెల 18వ తేదీన కౌన్సిలింగ్..



**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఆస్ట్రేలియాకు చెందిన వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న బి.ఎస్సి అగ్రికల్చర్ డ్యూయల్ డిగ్రీ కోర్స్ లో ప్రవేశాల కోసం ఈ నెల 18వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. విశ్వవిద్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్ కు అనుగుణంగా ఇదివరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈకౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు.వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,లు అందిస్తున్న ఈ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్ రాజేంద్రనగర్ లోని నీటి సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం,ఆడిటోరియంలో 18వ తేదీ ఉదయం 10 గంటలకులి నిర్వహిస్తున్నారు.అలాగే,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు శ్రీపీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయా,ల పరిధిలోని వివిధ వ్యవసాయ, అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల19 నుంచి 23వ తేదీ వరకు మొదటి దశ సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలియజేశారు.ఈ కౌన్సిలింగ్ ను రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో19వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ చెప్పారు.ఈ కౌన్సిలింగ్ సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్సైటు లో చూడవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.

# భారతమాత ఒడిలో రక్తపు బిందువులు చిందించిన వీర సైనికులు

**మాజీ జవాన్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన తహసిల్దార్ సతీష్ కుమార్**

**మందమర్రి,ఆగస్టు14(సూర్యరేఖ)** భారతదేశం కోసం పోరాడి భారతమాత ఒడిలో రక్తపు బిందువులను చిందించి ప్రాణాలర్పించిన భారత సైనికుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాల్సిన ఆవశ్యకత నేటి తరంపై ఉందని మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ అన్నారు.పట్టణానికి చెందిన మాజీ సైనికుడు, ప్రస్తుతం సింగరేణి మందమర్రి ఏరియా ఎస్అండ్ పిసి గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ పివ్వాల్ తాను స్వయంగా రచించిన 'బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతాకీ గోద్ మే' అను రెండు పుస్తకాలను ఆయన సతీమణి రాణి పివ్వాల్ తో కలిసి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి,కార్గిల్ యుద్ధంలో సైతం పాల్గొని,నేటికీ తరగని దేశభక్తితో ప్రజలందరు



దేశం కోసం,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొనేలా ప్రతి ఒక్కరిలో దేశంపై అభిమానం కలిగేలా తన రచన శైలితో స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు.కాగా రాజేష్ పివ్వాల్ 19 సంవత్సరాలు ఆర్మీ జవాన్ గా దేశానికి సేవలందించి,కార్గిల్ పోరులో దేశానికి తన సేవలు అందించారని,అదేవిధంగా గత 16 సంవత్సరాలుగా సింగరేణి ఏరియాలోని ఎస్ అండ్ పిసి విభాగంలో విధులు నిర్వహిస్తూనే ప్రజల్లో దేశంపై అభిమానం కలిగేలా రచనలు చేయడంతో పాటు స్వయంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలు అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని,తనలోని దేశభక్తిని అక్షర రూపంగా మారుస్తూ,దేశభక్తి ఉట్టి పడేలా ఐదు పుస్తకాలు రచించాడని ముమ్ముందు తరాలకు ఇలాంటి రచనలు అవసరమని అన్నారు.

# హిమాయత్‌సాగర్‌కు పోటెత్తిన వరద





## 9 గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని విడుదల

**రాజేంద్రనగర్,ఆగస్టు14(సూర్యరేఖ)** ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో హిమాయత్ సాగర్ జలాశయానికి వరద పోటెత్తింది. దీంతో జలమండలి అధికారులు 9గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని విడుదల చేశారు. హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 2.97 టీఎంసీలు కాగా,2.64 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.ప్రస్తుతం జలాశయంలోకి 17 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా,7,926 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మూసీ పరివా హక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.ఇక ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 4 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 3.90 టీఎంసీలు కాగా ఇప్పుడు 2.87 టీఎంసీల నీరు ఉన్నది. కాగా హిమాయత్‌సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో రాజేంద్రనగర్ వద్ద ఓఆర్ ఆర్ సర్వీస్ రోడ్డుపై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో అధికారులు రహదారిని మూసివేశారు. రెండు వైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను దారిమళ్లిస్తున్నారు. వాహనదారుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.


**హిమాయత్ సాగర్ రిజర్వాయర్ వివరాలు..**

పూర్తి స్థాయి నీటి మట్టం..1763.50 అడుగులు
ప్రస్తుత నీటి స్థాయి..1762.95 అడుగులు
రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం..2.970 టీఎంసీలు
ఇన్ ఫ్లో..27 వేల క్యూసెక్కులు
అవుట్ ఫ్లో..9,900 క్యూసెక్కులు
మొత్తం గేట్ల సంఖ్య..17
ఎత్తిన గేట్ల సంఖ్య..9

## దిండా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిండా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిండా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు.ఒక్కసారిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. అరెస్టుకు ముందు మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణకుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం పిరికిచర్య అని అభిప్రాయపడ్డారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ జిల్లాకు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. “రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటి. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా అరెస్టు చేయడం దారుణం. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిండా రైతులను అరెస్ట్ చేసింది.” అని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎలాంటి నిరసన,ధర్నాలు చేయలేదని శాంతియు తంగా సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు ప్రవీణ్. వారి ఓట్లతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మాట్లాడడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి,కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని, ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని,వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల గంజాయి కేసులో నిందితుడికి రిమాండ్



**బెల్లంపల్లి,ఆగస్టు14(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల పిఎస్ లో గురువారం నమోదైన గంజాయి కేసులో నేరస్థుడు ప్రణయ్ను రిమాండ్ చేసి జైలుకు పంపించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.మంచిర్యాల పట్టణం గద్దెరేగడికి చెందిన ప్రణయ్ అనే విద్యార్థి బొప్పారం అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులతో కలిసి గంజాయి తాగుతుండగా అరెస్ట్ చేశామన్నారు.మిగతా ఇద్దరు వ్యక్తులు పారిపోయారన్నారు.బైక్లపై వచ్చి బొప్పారం అటవీ ప్రాంతంలో గంజాయి తాగారని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## కొల్చారం మండల విద్యార్థులకు, అధికారులకు, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...

- కొల్చారం మండల బి ఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్...



**కొల్చారం,ఆగస్టు14(సూర్యరేఖ):**కొల్చారం మండల ప్రజలకు, విద్యార్థులకు,ప్రభుత్వ అధికారులకు,వివిధ పార్టీల నాయకులకు కొల్చారం మండల బి ఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్ 79వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్చారం మండలానికి చెందిన విద్యార్థులు చదువులో ఉన్నత చదువులు చదివి ఎదగాలని,ఆటో పోటీల్లో కూడా విజయం సాధించి,వారు చదువుతున్న పాఠశాలలకు గొప్ప పేరు తెచ్చే విధంగా చదువుకోవాలని అన్నారు.


## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు**



**బెల్లంపల్లి,ఆగస్టు14(సూర్య రేఖ)** ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రాబోయే 24 గంటలలో అతి భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. వాగులు కాలువలు, చెరువుల వద్దకు వెళ్లారాదు వార్డ్ కౌన్సిలర్స్ ప్రజాప్రతినిధులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరాదన్నారు.నాలాలు,వాగులు ప్రవహిస్తున్న రహదారులు రోడ్లు దాటరాదు చెట్లకింద,పాడైన భవనాల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండరాదు,కరెంటు స్తంభాలు ముట్టుకోరాదు,వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలి,అవసరమైతేనే ప్రయాణాలు చేయాలి అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్ళారాదు, వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకుందామని,మనల్ని మనం కాపాడుకుందామని వన్ టౌన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసరావు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవం....





**కొల్చారం,ఆగస్టు14(సూర్య రేఖ):** భరతమాతకు విముక్తిని....కల్పించిన స్వాతంత్రం..ఎందరో వీరుల త్యాగాల ఫలితం స్వాతంత్రం..చీకటి జీవితాలకు..వెలుగు రేఖ ఈ స్వాతంత్రం..ఎందరో అమరవీరుల బలిదానం ఈ స్వాతంత్రం...తెల్లవారి గుండెల్లో గుబులు రేపిన నా జెండా...సుభాష్ చంద్రబోస్ ఎగరవేసిన జెండా...చల్లగా స్వరాజ్యం తెచ్చిన నా జెండా వందనాలు వందనాలు నా తల్లి జెండా ఎగురుతున్నది మువ్వన్నెల జెండా..వందేమాతరం మన నినాదం జనగణమన మన జాతికి ఆదర్శం..బానిసత్వం నుండి సంకెళ్లు తెంపి దేశాన్ని చిలుకలా స్వేచ్ఛగా ఎగిరింది. ఇది భారత ప్రజలకు పండగ రోజు..తీపి జ్ఞాపకాలను పంచుకునే రోజు దేశం బాధిఖాన నుండి బయటపడ్డ రోజు సమరయోధుల సాహసానికి నిదర్శనం నా స్వాతంత్రం..ఉడుకు రక్తం ఉరకల వేసి తెచ్చిన స్వాతంత్రం..ఎందరో మహనీయులు మన్నులో కలిసి వారి రక్తం ధారాలుగా పోసి..స్వాతంత్రం పొందిన నా భారతదేశం..బావి భారత నిర్మాతలకు నిదర్శనం నా దేశం..ఈ మహా సగ్రామంలో వీరులైన ఎందరో వీరులకు నా నమస్సుమాంజలి..భారతదేశ గర్వాన్ని చాటి చెప్పిన రోజు ఈ రోజు...నవభారత్ నిర్మాణానికి పునాది వేసిన రోజు ఈరోజు..అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రోజు ఈ రోజు.... కొల్చారం మండల,ప్రజలకు అధికారులకు విద్యార్థులకు.. నాయకులకు.. 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...
( కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ )

# అదిలాబాద్‌లో కుండపోత



**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సాగునీటి జలాశయాలు నిండుకుండలా మారాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం, కౌటాల, బెజ్జూర్, తీర్యాని, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని దహేగాం మండలంలో లోతట్టు గ్రామాలు జలమయం కాగా, కల్వర్టుల పైనుంచి వరద పారుతోంది. ఈ ప్రవాహంతో దహేగాం నుంచి కాగజ్‌నగర్‌కు రాకపోకలు స్తంభించాయి. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం రాంనగర్ బ్రిడ్జి వరద ఉద్ధృతికి పంట పొలాలు నీట మునిగి చిన్న తిమ్మాపూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం తర్ణం వాగు ఉప్పొంగడంతో ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర చంద్రపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు వానాకాలం సీజన్ పంటలకు మొత్తంగా ఊపిరి పోశాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. 25వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరడంతో 2 గేట్లు ఎత్తారు. ప్రాజెక్టు దిగువన 15 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు కుమ్రం భీం ప్రాజెక్టుకు భారీ వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 243 అడుగులు కాగా, 5 గేట్లను ఎత్తివేసి 237.65 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకున్నారు అధికారులు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. భారీ వర్షాల కారణంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సెలవు ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బోథ్, సిరికొండ పాఠశాలలకు జిల్లా ఇంచార్జి విద్యాధికారి కుష్బూ గుప్తా సెలవు ప్రకటించారు.

**వరద ముంపు నుంచి గర్భిణీని కాపాడిన పోలీసులు**

మంచిర్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వరద తీవ్రంగా ఉండడంతో ఓ గర్భిణీనీ, ఆమె కుటుంబ సభ్యులు వాగు దాటించే ప్రయత్నాలు చేశారు. ఇబ్బందులు ఎదురుకావడంతో అక్కడి స్థానిక పోలీసులు తాడు సహయంతో గర్భిణిని వాగు దాటించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది కలిసి తాడు సహాయంతో వాగు దాటి వెళ్లి గర్భిణీని సురక్షితంగా అవతలి ఒడ్డుకు చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమస్యలో ఉన్నామని తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి తమకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని గర్భిణీ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సహాయం చేసిన పోలీసులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రజలు సోషల్ మీడియాలోను ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు చేసిన సహాయాన్నీ ప్రశంసిస్తున్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**రాష్ట్రంలోనే అత్యధికంగా పట్టణానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**

**ప్రజల సహకారంతోనే అభివృద్ధి**

**ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాలి**




**జగిత్యాల :** రాష్ట్రంలోనే జగిత్యాల పట్టణానికి అత్యధికంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నిర్మించడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం జగిత్యాల పట్టణంలో 41, 42, 43 ,46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు.150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధితో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని, అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ది పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దని, అని ప్రతిపక్షాలను కోరారు. 40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులు పై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి ఇచ్చేముందు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు.తన ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలని, చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరారు. ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీ కి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రజలకు సేవలకుగాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పనిచేయాలన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. 203 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని వివరిం చారు. ప్రజలందరూ మత సామరస్యాన్ని కాపాడాలని,ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవిం చాలని, హింస అనేది అభివృద్ధికి ఆటంకం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మన్సూర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాజిం అలీ, కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం, బాలే శంకర్, తోట మల్లికార్జున్, కూతురు పద్మ శేఖర్, కూతురు రాజేశ్, బోడ్ల జగదీశ్,డిష్ జగన్ పంబాల రాము, అహమ్మద్, అంగడి సాయి, ఏ ఓ శ్రీనివాస్ డి ఈ ఆనంద్,వరుణ్, ఏ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్, లింగారెడ్డి, గంగాధర్, వార్డు ఇంచార్జ్ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని సీపీఐ పోరాటం

**సిపిఐ జాతీయ నేత కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి**



**కోరుట్ల :** నిరంతరం బడుగు బలహీన వర్గాల పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం కోరుట్ల డివిజన్ లోని సి. ప్రభాకర్ భవన్లో సుతారి రాములు అధ్యక్షతన జరిగింది. సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలని పార్టీ చరిత్రను ప్రజలకు పల్లె పల్లెకు వివరించాలని పిలుపునిచ్చారు.. ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక చర్యల పైన, కార్మిక, ప్రజా, రైతు సమస్యల పైన చర్చలు జరుపుతామన్నారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. వచ్చే నెల సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి సిపిఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎత్తుండి భూమయ్య, ఎండి ఉస్మాన్, అక్రమ్, పాషా సనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శులను శాలువలతో సన్మానించారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



**కరీంనగర్ :** శ్రీకృష్ణుని లీలలు చాలా మహిమాన్వితమైనవని ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, వావిలాలపల్లిలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరించినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. శ్రీకృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని ధర్మము గురించి తెలిపినటువంటి విషయాలు ఆలోచింప చేస్తాయని వారు చెప్పారు. శ్రీకృష్ణాష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలా వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు కృష్ణాష్టమి పరిష్కరించుకుని పలు ఆలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వైభవపేతంగా నిర్వహిస్తారని స్వామివారిని ఉయ్యాలలో వేసి ఊపుతానని ఈ ఘట్టం అపూర్వమైనదని అనందాన్ని ఇస్తుందని వారు చెప్పారు చిన్నారులందరు శ్రీకృష్ణ వేషధారణలో సమూహంగా ఏర్పడి ఉట్టి వేడుకలలో పాల్గొంటారని ముఖ్యంగా శ్రీ కృష్ణ జన్మస్థలమైన మధుర లో వారం రోజులపాటు సందడిగా ఈ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించడమే కాకుండా పలు భజనలు కీర్తనలను, శ్రీకృష్ణ వైభవాన్ని తెలిపినటువంటి చరిత్రను చదువుతారని వారు పూర్తి చేశార, స్త్రీలు దాండియా ఆడుతూ పురుషులందరూ వివిధ రకాల వృత్యాలతో స్వామివారిని పూజిస్తారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 25 మంది విద్యార్థులు రాధా గోపిక వేషధారణలో విచ్చేశారు పండుగ వాతావరణాన్ని అని రెట్టింపు చేశారు, వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా గోవర్ధన గొప్పతనం నాటిక చాలా ఆలోచింపజేసింది. ప్రాంగణమంతా జై శ్రీ కృష్ణ జై శ్రీ కృష్ణ నామంతో మారు మ్రోగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యన్ని ఖూని చేస్తున్నారు..

**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి**

**డీసీసీ కార్యాలయంలో వోట్ చోరీపై అవగాహన కార్యక్రమం..**




**నారాయణపేట,ఆగస్టు14(సూర్యరేఖ)**దేశ వ్యాప్తంగా ఓటర్ లిస్ట్ లో అవకతవకలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యన్ని ఖూని చేస్తున్నారని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి విమర్శించారు.గురువారం డీసీసీ కార్యాలయంలో(సివిఆర్ భవన్)టిపిసిసి ఆదేశాల మేరకు ఓట్ చోరీ కార్యక్రమంపై డిసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎల్.సి.డి స్క్రీన్ ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి హాజరై మాట్లా డుతూ..ఓటర్ లిస్ట్ లో బ్రతికున్న వారిని చనిపోయినట్లు ఒకే ఇంటి పై పదుల సంఖ్యలో ఓటరులుగా నమోదు చేయడం,ఫారం 6ను దుర్వినియోగం చేయడం లాంటి అక్రమాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెలికి తీయడం జరిగిందన్నరు. దేశ వ్యాప్తంగా సంచలనంగా మారడం తో దీనిపై బిజెపి ప్రభుత్వం త ప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం ను కాపాడేందుకు జరుగుతున్న ఈ యుద్ధం లో ఓటరు నమోదు లో జరుగుతున్న అక్ర మాల పై దేశ వ్యాప్తంగా ప్రజల్లో కి తీసు కెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలు పు నిచ్చారు. డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఓటర్ లిస్ట్ లో జరుగుతున్న అక్రమాల ను అరికట్టేందు కు అందరు పోరా టం చేయాలన్నారు.ఓటర్ లిస్ట్ లో జరిగిన అవకతవకల వల్ల ఇటీవల జరిగిన ఎం పీ ఎన్నిక ల్లో దేశ వ్యా ప్తంగా తక్కువ ఓట్లతో 100 వరకు పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం జరిగిందని ఆరోపిం చారు.ఇంకా అనేక రకాలుగా అక్రమాలు జరుగుతున్నాయని వాటినిత్వరలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో వెలికి తీయడం జరుగుతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో అందరం ఓటర్ లిస్ట్ లో జరుగుతున్న అక్రమాలపై పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,వివిధ మండలాల అధ్యక్షులు నరహరి, వీరన్న విగ్నేష్ రెడ్డి,అనంద్ గౌడ్,కోట్ల.రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్,మనోహర్ గౌడ్,వకీల్ సంతోష్ సుధాకర్,కోణంగేరి హన్మంతు సూర్య మోహన్ రెడ్డి,బోయ.శరణప్ప గొల్ల. కృష్ణయ్య,కాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ల ముందే కుప్పకూలిన భవనం

**హైదరాబాద్ :** ధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. ఇటు హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో తెలియని పరిస్థితి. నాలాలు కూడా విపరీతంగా ఉప్పొంగి ప్రవహిస్తాయి. భారీ వర్షానికి మూసీ నదికి వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి బేగంబజార్‌లో పురాతన బిల్డింగ్ కుప్పకూలిపోయింది. ఈ ఘటన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని కూల్చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులు గతంలోనే నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ భవన యజమాని పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. కాగా, బేగంబజార్ ప్రాంతంలో ఇలాంటి పురాతన బిల్డింగ్స్‌లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో.. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

101అత్యంత ప్రమాదకరస్థితిలో సింగూరు డ్యామ్

## మొన్న జూరాల, నిన్న మంజీరా..

## నేడు సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్

హైదరాబాద్ : సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు.ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ? హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉంటుందా ? ఇవాళ సింగూరు డ్యామ్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే ఔఆూం హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని కేటీఆర్ ప్రశ్నించారు.జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే. ప్రజలు సాగు, తాగునీటి గోస తీర్చే ఏ ప్రాజెక్టునైనా కంటికి రెప్పలా కాపాడాల్సిందే..!! అని కేటీఆర్ పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో

## గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లాలో డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లపై నిషేధం**

**జగిత్యాల :** జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిస్థాయిలో నిషేధం అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజే లు, సౌండ్ సిస్టంలు పూర్తిస్థాయిలో నిషేధమని ఇట్టి విషయంలో గణేష్ మండప నిర్వహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి మొదలుకొని నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నరు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా గణేష్ నవరాత్రులు పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పి కోరారు.



# కూలీ వచ్చేది ఆ ఓటీటీలోనే.. ఎన్ని కోట్లకు దక్కించుకున్నారంటే?

రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాకు భారీగా ప్రమోషన్లు చేశారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున తొలిసారి విలన్‌గా నటించడం.. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషించడంతో ఈ మల్టీస్టారర్ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంతా ఊహించారు. కానీ అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వస్తోంది.

ఓటీటీ వివరాలు

ఇకపోతే ఈ సినిమా డిజటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. దాదాపు రూ.120 కోట్లకు ఈ హక్కుల్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లో రిలీజైన ఎనిమిది వారాల తర్వాతే కూలీ ఓటీటీలోకి రానుంది. అయితే సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుందంటే మాత్రం ఇంకా ముందే ఓటీటీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# ప్రశాంత్ వర్మ క్రేజీ ప్లాన్.. ఈ అమ్మడితో సూపర్ ఉమెన్ సినిమా



ప్రశాంత్ వర్మ.. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తుంది. ఈ యంగ్ డైరెక్టర్ తెరకెక్కించే సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. అ అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు ప్రశాంత్ వర్మ. డిఫరెంట్ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తూ హిట్స్ అందుకుంటున్నాడు ఈ కుర్రదర్శకుడు. అ సినిమా తర్వాత రాజశేఖర్ హీరోగా కల్కి అనే సినిమా తెరకెక్కించాడు. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అలాగే 2021లో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాతో హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించిన తేజ హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇక తమన్నా ప్రధాన పాత్రలో దట్ ఈజ్ మహాలక్ష్మీ అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు.

ఇక ఈ ఏడాది హనుమాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలను లేకుండా వచ్చిన హనుమాన్ సినిమా ఏకంగా మూడు వందల కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో తేజ సజ్జ కూడా మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. హనుమంతుడి నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాడు ప్రశాంత్ వర్మ. ఇక ఇప్పుడు జై హనుమాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జై హనుమాన్ సినిమాతో హనుమంతుడి పాత్రలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటిస్తున్నాడు. ఇటీవలే ఆయనకు సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ పేరుతో మరికొన్ని సినిమాలను కూడా తెరకెక్కించనున్నాడు ఈ యంగ్ డైరెక్టర్. కాగా వాటిలో ఓ సూపర్ ఉమెన్ సినిమా కూడా ఉండనుంది. ఆ సినిమాలో హీరోయిన్ గా ఓ హాట్ బ్యూటీ నటిస్తుంది. ఆమె పేరు జ్ఞానేశ్వరి . ఈ అమ్మడు మిస్టర్ అండ్ మిస్, ఏమి సేతుర లింగ, మంత్ ఆఫ్ మధు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడిని ప్రధాన పాత్రలో పెట్టి ప్రశాంత్ వర్మ ఓ సూపర్ ఉమెన్ సినిమా చేస్తున్నాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్నీ తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ హాట్ బ్యూటీ ఫోటోలకుకుర్రకారు ఫిదా అవుతున్నారు.

# కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అదుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా%ొ% అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.

ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.



# 'సితారే జమీన్ పర్' మూవీ ఆఫర్.. రెండు రోజులు మాత్రమే

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. యూట్యూబ్‌లో రన్ అవుతున్న ఈ సినిమాను చూడాలంటూ రూ. 100 చెల్లించాల్సి ఉంది. పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం రెంట్ తాజాగా తగ్గించారు. థియేటర్‌లో ప్రదర్శన అనంతరం నేరుగా యూట్యూబ్‌లోనే ఈ మూవీని ఆయన విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం వంటి భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంది. ఇండిపెండెన్స్ డే కానుకగా సితారే జమీన్ పర్ సినిమాను కేవలం రూ. 50లకే చూడొచ్చని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ చిత్రాన్ని చూడాలని ఆసక్తి ఉంటే యూట్యూబ్‌లో కేవలం రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. అయితే, ఈ ఆఫర్ కేవలం ఆగష్టు 15 నుంచి 17 వరకు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని చెబుతూ ఆమిర్ ఖాన్ ఒక వీడియో విడుదల చేశారు. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీ జూన్ 20న థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రం గురించి మహేశ్‌బాబు ప్రశంసలు కురిపించారు. సితారే జమీన్ పర్ అందరి మనసులు దోచుకుంటోందని ఆయన అన్నారు. ఈ మూవీ మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది. అలాగే చప్పట్లు కొట్టేలా చేస్తుందని చెప్పారు. ఈ సినిమా చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారని ఆయన అన్నారు. సితారే జమీన్ పర్ మూవీలో ఆమిర్ ఖాన్, జెనీలియా జంటగా నటించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ నిర్మించారు. ఈ చిత్రంలో ఆరోష్ దత్తా, గోపీకృష్ణ వర్మ, సంవిత్ దేశాయ్, వేదాంత్ శర్మ, ఆయుష్ భన్సాలీ, ఆశిష్ పెండ్సే, రిషి షహానీ, రిషబ్‌జైన్ , నమన్ మిశ్రా, సిమ్రాన్ మంగేష్కర్ వంటి వారు కీలకపాత్రల్లో నటించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,